TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 89 గురువారం, ఏప్రిల్ 23, 2026, పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

# విద్యా రంగంలో సంస్కరణల జోరు..

## సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సమూల మార్పులు



హైదరాబాద్, ఏప్రిల్ 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (జవీ =వఝుత్ష్ర =వనఎ) నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేస్తూ, అద్భుతమైన ఫలితాలను సాధిస్తోంది. అక్షరాస్యత పెంపు నుంచి బోధనా నాణ్యత వరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలంగాణ విద్యా వ్యవస్థలో కొత్త విప్లవానికి నాంది పలికాయి. వందశాతం అక్షరాస్యత లక్ష్యంగా 'వయోజన విద్య'గతంలో నిర్లక్ష్యానికి గురైన వయోజన విద్యకు రేవంత్‌రెడ్డి సర్కార్ కొత్త ఊపిరి పోసింది. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని వందకు వందశాతం పెంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతోంది. తాజాగా నిర్వహించిన అక్షరాస్యత పరీక్షలకు ఏకంగా 6.31 లక్షల మంది వయోజనులు హాజరుకావడం ఒక రికార్డు. పెద్దల చదువుకు పెద్దపీట వేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.బోధనా నాణ్యతలో విప్లవాత్మక మార్పులువిద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, అవి వారికి ఎంతవరకు అర్థమవుతున్నాయనే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెద్దపల్లి జిల్లాలోని 61 పాఠశాలల్లో 'అకడమిక్ ఇన్‌స్పెక్షన్ టీమ్స్' ద్వారా ప్రత్యేక బోధనా పద్ధతులను అమలు చేశారు. కేవలం ఆరునెలల్లోనే బోధన నాణ్యతలో గణనీయమైన మార్పులు వచ్చాయి. బోధన వ్యూహాలు 48శాతం నుంచి 68శాతానికి మెరుగయ్యాయి. తరగతి గదుల నిర్వహణ, విద్యా వనరుల వినియోగంలో ఉపాధ్యాయులు స్పష్టమైన పురోగతి సాధించారు.ప్రాథమిక విద్యపై ప్రత్యేక ఫోకస్‌పునాది విద్య గట్టిగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని భావించిన ప్రభుత్వం, ప్రాథమిక స్థాయిలో అభ్యాస నైపుణ్యాలను పెంచింది. తెలుగులో 35శాతం, ఇంగ్లీష్‌లో 29శాతం, ఉర్దూలో 40శాతం అభ్యాస వృద్ధి నమోదైంది. విద్యార్థుల గణిత నైపుణ్యాల్లో 30శాతం వరకు పెరుగుదల కనిపించింది.

నిధుల వినియోగంలో దేశంలోనే నెంబర్ వన్‌కేంద్రం ప్రభుత్వం అందించే సమగ్ర శిక్ష నిధులను వినియోగించుకోవడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

### పెండింగ్ అప్రోచ్ రోడ్ల పనులకు

# సబ్ కమిటీ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, ఏప్రిల్ 22 : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఇన్‌ఫ్రా అండ్ క్యాపిటల్ వర్క్స్ కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు (బుధవారం) సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లకు ఆమోదం తెలిపింది. బ్రిడ్జిలు ఉన్నా అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా మారాయని కేబినెట్ దృష్టికి వచ్చింది. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కాళేశ్వరం కేసులో హైకోర్టు

# ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

## : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, ఏప్రిల్ 22 : కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం జీవో ఎంఎస్ నంబర్ -6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు..కమిషన్ ఏర్పాటు కుమార్ రెడ్డి అన్నారు.

### ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్‌పై చర్యలు తీసుకోవాలి..

# కేంద్రానికి బండి సంజయ్ లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 22 : కేంద్ర జల్‌శక్తి మంత్రికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు (బుధవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఎన్డీ ఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్‌పై చర్యలు తీసకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో ఆయన పాల్గొనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన రాజకీయ ప్రయోజనాల కోసం రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించారని చెప్పుకొచ్చారు.ఆ కార్యక్రమంలో అనిల్ జైన్ ఎలా పాల్గొంటారు..? అని ప్రశ్నించారు. భవిష్యత్తులో బ్యారేజీలకు మరింత నష్టం జరిగితే.. ఎన్డీఎస్ఏపై కాంగ్రెస్ ప్రభుత్వం నిందమోపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కమిటీ సిఫార్సులను నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్రానికి చెడ్డపేరు తెచ్చేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహించారు. అనిల్ జైన్‌పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ కుమార్ సూచించారు.

### ఈడీ దాడుల సమయంలో సీఎం వైఖరి ప్రమాదకరం..

# మమతా బెనర్జీపై సుప్రీం కోర్టు ఆగ్రహం



పశ్చిమ బెంగాల్ :పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు ఒక్క రోజు ముందు సీఎం మమతా బెనర్జీకి సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఐ ప్యాక్ సంస్థపై ఈడీ దాడుల సమయంలో ఆమె వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ విచారణను మమత అడ్డు కోవడాన్ని సవాలు చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం విచారించింది. జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్వీ అం జారియా ఆధ్వర్యంలోని బెంచ్ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది."ఇది అసాధారణమైన కేసు. ఈడీ విచారణలో జోక్యం చేసుకుని అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థన ప్రమాదంలో నెట్టడమే. ఇది కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య జరిగిన వివాదం కాదు. ఒక విచారణ కీలక దశలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి దాన్ని అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టారు. ఒక విచారణను నేరుగా ఒక ముఖ్యమంత్రి అడ్డుకునే రోజు వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. మొత్తం వ్యవస్థనే సీఎం ప్రమాదంలోకి నెట్టారు" అని కోర్టు వ్యాఖ్యానించింది. గత జనవరిలో కోల్‌కతాలోని ఐప్యాక్ సంస్థ కో ఫౌండర్ ప్రతీక్ జైన్ ఇంటిపై ఈడీ అధికారులు దాడి చేశారు. అయితే, ఈ సమయంలో సీఎం మమతా బెనర్జీ ఆ దాడిని అడ్డుకున్నారు. దాడి జరుగుతున్న ప్రతీక్ ఇంటికి వెళ్లి.. అక్కడి కీలక డాక్యుమెంట్లను మమత స్వాధీనం చేసుకున్నారు.

# కొనసాగుతున్న సమ్మె..

# ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్ రిక్వెస్ట్



హైదరాబాద్, ఏప్రిల్ 22 :ఆర్టీసీ సమ్మెను విరమించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారానికి నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిందని.. 4 వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. కమిటీల పేరుతో కాల యాపన చేస్తామనడం పొరపాటు అని స్పష్టం చేశారు.ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభు త్వం నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని పొన్నం ప్రభాకర్ తెలి పారు. అవన్నీ వెంటనే పరిష్కారమయ్యే అంశాలని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలు రెండు పెండింగ్‌లో ఉన్నా యని అన్నారు. ఈ రెండు అంశాల్లో పలు సాంకేతిక అంశాలు చరించాల్సి ఉందన్నారు. వీటిపై అధ్యయనం చేసేం దుకే నాలుగు వారాల గడువు అడిగామని వివరించారు. ఈ రెండు అంశాలు కూడా సీఎం, డిప్యూటీ సీఎం దగ్గర చర్చిస్తామని అన్నారు.ఆర్టీసీ విలీనం ఆలస్యమైనప్పటికీ.. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయని పొన్నం ప్రభాకర్ తెలిపారు. గుర్తి ంపు సంఘాల ఎన్నికల విషయంలో నాయకుల మధ్య అం తర్యుద్ధం, నాయకత్వ అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని.. అన్ని అంశాలను పరిష్కరిస్తా మని చెప్పారు. మిమ్మల్ని ఎవరూ అడ్డుకోరని.. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ నాయకులు నిరసన తెలపవచ్చని.. ప్రజలపై ఒత్తిడి తీసుకురావచ్చని అన్నారు.

# ఇరాన్ పై ట్రంప్ బిగ్ యూటర్న్..!

## సంచలన నిర్ణయం..!



అమెరికా : ఇరాన్ పై రెండు నెలల క్రితం ఏకపక్షంగా యుద్ధం ప్రారంభించి, ఆ తర్వాత దాన్ని ఎలా ముగించాలో తెలియక ఇబ్బందులు పడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికీ రోజుకో ప్రకటనతో గందరగోళం కొనసా గిస్తు న్నారు. ఇరాన్ యుద్ధం కొనసాగిస్తే ఓ సమస్య, అక్కడి నుంచి తప్పుకుంటే మరో సమస్య అన్నట్లుగా పరిస్థితి తయారవడంతో తాజాగా రెండు వారాల పాటు సీజ్ ఫైర్ (కాల్పుల విరమణ) ప్రకటించిన ట్రంప్.. ఇవాళ దానిపైనా యూటర్న్ తీసుకున్నారు.ఇరాన్ తమతో సానుకూల ఒప్పందం చేసుకోవాల్సిందేనని, సీజ్ ఫైర్ ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించబోమని, ఒప్పందం కుదరకపోతే ఆ దేశంపై తిరిగి భారీ యుద్ధం తప్పదని హెచ్చరికలు చేస్తున్న ట్రంప్.. ఇవాళ సడన్ గా వెనక్కి తగ్గారు. ఇరాన్ తో సీజ్ ఫైర్ పొడిగిస్తున్నట్లు అనూహ్య ప్రకటన చేశారు. ఇవాళ రాత్రికి పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ లో అమెరికా-ఇరాన్ చర్చలు జరగనున్న వేళ ట్రంప్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే హార్ముజ్ జలసంధిపై దిగ్బంధం మాత్రం కొనసాగిస్తామన్నారు.మధ్యవర్తి అయిన పాకిస్తాన్ చేసిన అభ్యర్థనను కారణంగా చూపుతూ.. ఇరాన్ తో రెండు వారాల కాల్పుల విరమణ గడువును ట్రంప్ నిరవధికంగా పొడిగించారు.

### పిఠాపురం పరిణామాలపై

# చంద్రబాబు అసంతృప్తి



అమరావతి :పిఠాపురం కేంద్రంగా రాజకీయం కొత్త మలుపులు తిరుగుతోంది. టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ వర్మ తో జనసన నేతల తీరు పైన వివాదం కొనసాగుతోంది. వర్మ వర్సస్ జనసేన అన్నట్లుగా నియోజక వర్గంలో పరిస్థితి మారుతోంది. తాజాగా ఫ్లెక్సీ విషయంలో మొదలైన వివాదం.. ఘర్షణ వరకు దారి తీసింది. ఈ విషయం సీఎం చంద్రబాబు వద్దకు చేరింది. పిఠాపురంలో పరిస్థితి పైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. వర్మ తీరు పైన ఆగ్రహం వ్యక్తి చేసినట్లు తెలుస్తోంది.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కొత్త వివాదం మొదలైంది. టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ వర్మ.. జనసేన నేతల మధ్య తాజాగా చేసుకున్న ప్రొటోకాల్ వివాదం కొత్త మలుపు తీసుకుంది. వివాదం వేళ వర్మ చేసిన వ్యాఖ్యల పై జనసేన నేతలు ఆగ్రహంతో ఉన్నారు. తాము దత్తత వచ్చిన నేతలం కాదని.. పిఠాపురంలోనే పుట్టి.. పెరిగామంటూ వర్మ చేసిన వ్యాఖ్యల పైన ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. ఇదే సమయంలో ఈ వ్యవహారం పైన సీఎం చంద్రబాబు ఆరా తీసారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడిన సీఎం చంద్రబాబు అక్కడి పరిస్థితు పైన పూర్తి సమాచారం సేకరించారు. పిఠాపురం ప్రొటోకాల్ వివాదం పై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేసారు. మాజీ ఎమ్మెల్యే వర్మ తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహార శైలిని సీఎం తప్పు బట్టారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి చంద్రబాబు కీలక సూచనలు ఈ ఘటన పైన పల్లా శ్రీనివాస్ లో మాట్లాడిన సిఎం కీలక వ్యాఖ్యలు చేసారు. ఐక్యంగా ఉండి ఆదర్శంగా నిలవాల్సిన నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీలపై ఫొటోల పేరుతో ఘర్షణ పడడం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు. ఏదైనా పొరపాటు, తప్పు జరిగినా పార్టీ పెద్దలకు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి కానీ...ఇలా గొడవ పడడం వల్ల లాభం ఉండదన్న సిఎం పేర్కొన్నారు. అదే సమయంలో ఇలాంటి చర్యలు క్యాడర్ కు చేసారు.

## మరిపెడ కేంద్రంలో వివిధ ఐకేపి కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన మరిపెడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెల్లి రవి



**నమస్తే భారత్ :**-మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ ఐకేపి కొనుగోలు కేంద్రాలను మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘు రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను ప్రభుత్వ ఐకేపి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి మద్దతు ధరకు విక్రయించి లాభపడాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొడుతున్న ఉపాధి హామీ మాఫియా



**తుగ్గలి ఏప్రిల్ 22 (నమస్తే భారత్):**-కష్టపడి పనిచేసే పేదల కడుపును ఉపాధి హామీ మాఫియా కొడుతున్నట్లు మండలంలోని పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు. తుగ్గలిలో జరిగే కోట్ల కుంభకోణం బయటపడుతుందా..? లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. తుగ్గలి మండలంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం పూర్తిగా అవినీతి కూపంగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పేదల కోసం కేటాయించిన నిధులు కొంతమంది నాయకులు మరియు అధికారుల కుమ్మక్కుతో మాయం అవుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రౌండ్‌లో పనులు జరగకపోయినా బిల్లులు క్లియర్ అవడం, నకిలీ మస్టర్స్ తయారు చేయడం, కూలీల పేర్లతో డబ్బులు మళ్లించడం వంటి అక్రమాలు కొనసాగుతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. నిజంగా పని చేసిన కూలీలకు మాత్రం వేతనాలు ఆలస్యంగా లేదా తక్కువగా అందుతున్నాయని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితిపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

లేనిపక్షంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఆందోళనకు దారి తీసే అవకాశం ఉందని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి మరి...!

## ప్రజా పోరాటాలే సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ లక్ష్యం నర్సంపేట డివిజన్ కార్యదర్శి శేరు మధు




**నర్సంపేట ఏప్రిల్ 22 ( నమస్తే భారత్ ) :** ప్రజా సమస్యలపై పోరాటాలే లక్ష్యంగా సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ పని చేస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ జిల్లా జిల్లా కమిటీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి శేరు మధు అన్నారు. సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసి ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ కార్యదర్శి శేరు మధు అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మార్క్సిజం లెనినిజం, మావో ఆలోచన విధానము దేశవిముక్తి సిద్ధాంతం అని అన్నారు. భూమి, భుక్తి దేశ విముక్తి కోసం 1969లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తెగతెంపులు చేసుకోని సిపిఐ(ఎంఎల్)ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకుసిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు కొనసాగుతున్నాయి. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు. అనేక గ్రామాలు నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచి వేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీల పైన రోజు రోజుకు దాడులు కొనసాగిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శ క్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తు న్నారన్నారు. మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు.

ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చి వేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాల న్నారు. దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలంటే మార్క్సిజం-లెనినిజం- మావో ఆ లోచనా విధానంలో సమ రశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

బూర్జువాలకు, భూస్వాము లకు, పెత్తందారులకు, పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే దళారీ నిరంకుశ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూల్చివే యాలన్నారు.

నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమో క్రసీ పార్టీ బుధరావుపేట గ్రామ కమిటీ కార్యదర్శి వేల్పుల సమ్మయ్య, నాయకులు చాట్ల చంద్రమౌ ళి, నీలం గణేష్ , శ్రీను, వెంకన్న, రాజు, సుధాకర్ ,నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యులు దండుగుల సంపత్ , గుండగాని హేమంత్ , తది తరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఎస్ఐల బదిలీలు

**ఖానాపురం ఏప్రిల్ 22 (నమస్తే భారత్ ) :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సబ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీలు మరియు నియామకాలకు సంబంధించి పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఈ మార్పులు చేపట్టినట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ బదిలీలు తక్షణ ప్రభావంతో అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ఐలను బదిలీ చేస్తూనే, మరికొందరిని స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా నియమించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో క్షేత్రస్థాయిలో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ బదిలీలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా స్టేషన్‌ల వారీగా బాధ్యతలు చేపట్టిన కొత్త అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. నిరంతరం నిఘా ఉంచుతూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని బదిలీ అయిన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి :**

**సాయి ప్రసన్న కుమార్ :** సీసీఎస్ వరంగల్ నుంచి నల్లబెల్లి ఎస్ హెచ్ ఓ గా నియామకం.

**వి. గోవర్ధన్ :** నల్లబెల్లి ఎస్ హెచ్ ఓ నుంచి వరంగల్ వీఆర్ కు బదిలీ.

**జి. రామ్ మోహన్ :** మడికొండ పీఎస్ నుంచి ఖానాపురం ఎస్ హెచ్ ఓ గా నియామకం.

**చి హెచ్. రఘుపతి:** ఖానాపురం ఎస్ హెచ్ ఓ నుంచి వరంగల్ వీఆర్ కు బదిలీ .

**ఈ. నర్సింహరావు :** ధర్మసాగర్ పీఎస్ నుంచి ఎల్కతుర్తి ఎస్ హెచ్ ఓ గా నియామకం.

**ఎ. ప్రవీణ్ కుమార్ :** ఎల్కతుర్తి ఎస్ హెచ్ ఓ నుంచి వరంగల్ వీఆర్ కు బదిలీ.

**ఏ. శ్రీకాంత్ :** వరంగల్ వీఆర్ నుంచి బచ్చన్నపేట ఎస్ హెచ్ ఓ గా నియామకం.

**ఎస్.కే. హమీద్ :** బాచన్నపేట నుంచి వరంగల్ వీఆర్‌కు బదిలీ.

**బి. మంగా :** వరంగల్ వీఆర్ నుంచి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు నియామకం.

## గుమ్మనూరు నారాయణకు వివాహ పత్రికను అందజేసిన బిజెపి నాయకులు నవీన్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 22 (నమస్తే భరత్):**-ఈనెల 26వ తేదీ ఆదివారం రోజున కర్నూలులోని యూ.బీ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించు మాదిరెడ్డి వారి వివాహ వేడుకలకు హాజరు కావాలని ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణకు పత్తికొండ నియోజకవర్గం బి జెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి బుధవారం రోజున వివాహ పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడు తూ ఆదివారం రోజున కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించు తన చెల్లెలు వివాహాని కి పెద్ద మనసుతో హాజరై వధూవరులను ఆశీర్వదిం చాలని నవీన్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బసవరాజు,అనిల్ రెడ్డి యశ్వంత్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో బస్టాండ్ నిర్మించాలి కాళేశ్వరంలో బస్టాండ్ ఓకే మరి మేడారం సంగతి ఏంటి? టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన మేడారంలో 10 కోట్ల రూపాయలతో బస్టాండ్ నిర్మించాలని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ డిమాండ్ చేశారు మేడారం ప్రాంతంకు ఎక్కువ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించింది టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే అని ములుగు టైగర్ మాజీ ఎమ్మెల్యే చర్ప భోజరావు కృషితోనే ఇదంతా జరిగింది అని ఆతర్వాత గెలిచినా వాళ్ళు ఫోటోలు దిగడం తప్ప చేసింది శూన్యం అని గత జాతరకు 250 కోట్లు మంజూరు చేసి కమిషన్ లు తిన్నారు కాని కనీసం ఒక బస్టాండ్ కట్టాలి అని సోయి లేదని వచ్చే సంవత్సరంలో జరిగే జాతర అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వం మేడారంలో మరియు ఊరట్టం స్థూపం దగ్గర కొత్తూరు ఊరట్టంకాలనీ వెంగ్లాపూర్, నార్లపూర్‌లలో బస్టాండ్ నిర్మించాలని మర్చిపోయారు అని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇస్తూ రైల్వే సౌకర్యం మంజూరు చేసిన స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఎందుకు అంటే ఈ ప్రభుత్వంకు మేడారం అంటే వివక్ష ఉంది కాబట్టి అని అందుకే మేడారం ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, ఇటవలే కాళేశ్వరం వెళ్లిన సీఎం కాళేశ్వరం బస్టాండ్‌కు 3 కోట్ల 71 లక్షల రూపాయలు మంజూరు చేశారు కానీ ప్రపంచంలో పేరు పొందిన మేడారంకు బస్టాండ్ ఎందుకు మంజూరు చేయలేదో చెప్పాలి అని డిమాండ్ చేశారు త్వరలో కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి బస్టాండ్ కావాలి వివరిస్తాం అని తెలిపారు.

## దోస్త్ మిల్గయా పోరాట యోధునికి ములుగు జిల్లా స్వాగతం సుస్వాగతం పలుకుతోంది



**లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్**

**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ప్రజలకు సమర్థు డైన నాయకుడు లభించారు ఘరానా పగటి వేషాలకు చరమ గీతం పాడాలిఇక సెలవు ప్రకటించాలి ములుగు జిల్లా లో పేదలకోసం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజా ఉద్యమాలు చేసిన పోరాట (మావోయిస్టు పార్టీ) యోధుడు బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్‌కి ములుగు ప్రజలు రాజకీయ స్వాగతం పలుకు తున్నారు కపట నాటక సూత్రదారికి మోసకారికి ఆదివాసీ పేరుచెప్పి ఓట్లకోసం ఇక్కడి ఆదివాసీ సమాజానికి నిలువ నీడ లేకుండా చేస్తున్న వారికిములుగు జిల్లా ప్రజలు తిలోదకాలు ఇవ్వాలని ఇక సెలవు ప్రకటించాలి అని దేవా నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## షాద్‌నగర్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం




**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్22:**షాద్‌నగర్ చౌరస్తాలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, భారత ప్రధాని నరేంద్రమోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ నేతలు ఈ నిరసన చేపట్టారు. బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందె బాబయ్య మాట్లాడుతూ, దేశానికి సేవలందిస్తున్న ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజలు అలాంటి వ్యాఖ్యలను సమర్థించరని, భవిష్యత్తులో తగిన సమాధానం ఇస్తారని అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ గుప్త మాట్లాడుతూ, దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశద్రోహానికి సమానం అని విమర్శించారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని సూచించారు. బీజేపీ పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ చారి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. నిరసన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, కౌన్సిలర్ ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, మల్చల మురళి, మంగ విజయ్, క్యామ మహేష్, అందేల్ సందీప్, బాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కాసోజు శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్తకు వెంటనే స్పందించిన :లైన్మెన్ రవి గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల ఎర్తింగ్ వద్ద వాటర్ క్యూరింగ్ఇంట్లో ఎర్తింగ్ సమస్యకు లైన్మెన్ లకు నిలదీస్తే ఎలా..?



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 22:**నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద క్యూరింగ్ చేయకపోవడం తో ఇండ్లలో ఎర్తింగ్ వస్తుందని తప్పుడు సమాచారంతో వార్త ప్రకటనలో రావడం జరిగింది. మేము ఎంబడేయి స్పందించి గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల వద్ద క్యూరింగ్ చేయడం జరిగింది. ఆ తర్వాత ఏ ఇంట్లో ఎర్తింగ్ సమస్య వస్తుందో అక్కడికి వెళ్లి చూడగా వారి ఇంట్లోనే సమస్య ఉన్నట్టు తెలిసింది. ప్రతి ఒక్కరి ఇంట్లో ఎర్తింగ్ నిర్మించుకోవాలని విద్యుత్ అధికారి సమాచారం ఇచ్చారు.

వెంటనే స్పందించిన లైన్మెన్ రవికు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.

## అంబేద్కర్ యువజన సంఘం కొత్తూరు ఆధ్వర్యంలో తాడ్వాయి మండలం MRO సురేష్ బాబు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తాడ్వాయి మండలం MRO సురేష్ బాబుని కలిసి మేడారం లో డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు గురించి మాట్లాడుకోవడం జరిగింది



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** తాడ్వాయి మండల MRO సురేష్ బాబు ప్రజల అందరికి సానుకూలంగా స్పందించి తమ వంతు సాయంగా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారుఅదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించి ఉద్యోగాలు సాధించాలి, విద్యను మధ్యలో ఆపకూడదు అని సూచన ఇచ్చారుకార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిస్టాపన అధ్యక్షులు గజ్జల ప్రసాద్ మాదిగ,గజ్జెల సందీప్, గజ్జెల పవన్,గజ్జెల మహేందర్,గజ్జెల ప్రశాంత్, గజ్జెల రాకేష్ తదిత రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోండి తెలంగాణగిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్ డిమాండ్కార్మికుడికి చట్టపరంగా రావాల్సిన సౌకర్యాలు కల్పించాలి.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్




**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 22:** ఏప్రిల్ 8వ తేదీన ఫరూక్ నగర్ మండలంలోని వెలుజర్ల గ్రామంలో ఫరూక్ నగర్ మండల ఏ ఈ షఋఖ్ రెడ్డి మరియు కాంట్రాక్టు బబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కరెంటు వైర్ల క్రింద చెట్లు నరికె పనిలో వెళ్లిన రాత్లావత్ లక్ష్మణ్ వయసు 45 నివాసం హైదరాబాద్ నందనవనం రోజు కూలి నిమిత్తం షాద్ నగర్ పట్టణానికి వలస రావడం జరిగింది. వెల్జెర్లలో ట్రీ కటింగ్ సందర్భంగా ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలతో ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు . ఇప్పటికే తను మతిస్థిమితం కోల్పోయి ఎవరికీ గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నాడు. వెంటనే అతని కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు పక్షన ప్రజా సంఘాల నాయకులు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు రాజు ఈరోజు షాద్ నగర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏడి కార్యాలయం ముందు బాధితుల పక్షం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్ల నరికివేత సందర్భంగా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా కార్మికులతో పని చేయించడం సరైనది కాదు ఈ సందర్భంగా అన్ని జాగ్రత్తలు పాటించాలి సేఫ్టీ పరికరాలు వాళ్ళకి ఇవ్వాలి ఏమీ ఇవ్వకుండా వారితో పనిచేస్తున్న కాంట్రాక్టర్ బాబుల్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్ట్ బాబుల్ రెడ్డి కేసు నమోదు చేసి శిక్షించాలని ,కాంట్రాక్టు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .

వెంటనే రాష్ట్ర ఉన్నత అధికా రులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం అయ్యే శగా చర్యలు తీసుకోవాలని లేనిచో సీఎండీ కార్యాలయం ముట్టడిస్తామని వారు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులు మరి నాయకులు రూప్ సింగ్ మంగుతా నాయక్ హనుమంతు బాలరాజు లక్ష్మణ్ లోకేష్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి.. 420 సీఎం..

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ) :** ఘోష్ కమిషన్ పేరిట కేసీఆర్‌పై కక్షగట్టి మూడేండ్లుగా పొలిటికల్ డ్రామా నడిపిన రేవంత్‌రెడ్డి.. రాష్ట్ర చరిత్రలో 420 ముఖ్యమంత్రిగా మిగిలిపోయారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పుతో ఈ విషయం తేటతెల్లమైందని పేర్కొన్నారు. కోర్టు తీర్పుతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాల్లో మునిగితేలితే కాంగ్రెస్ శ్రేణులు తెల్లముఖం వేసుకున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీసీ కార్పొరేషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేయకుండా కేసీఆర్‌ను రాజకీయ కుట్రలో ఇరికించే కుట్రలు చేశారని ఆరోపించారు.తెలంగాణ సమాచారం

**ప్రభుత్వానికి భంగపాటు**

ఘోష్ కమిషన్ నివేదిక ట్రాష్ అని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తేలిపోయింది. ఇది ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది.

బీఆర్ఎస్ అధినేత కేసీఆ ర్, మాజీ మంత్రి హరీశ్‌రావుపై కాంగ్రెస్ చేసిన కుట్రపూరిత కేసులకు భయపడే ప్రసక్తే లేదు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్ని ఆటంకాలు, అవరోధా లు సృష్టించినా తెలంగాణ ప్రజల దీవెనలతో కే సీఆర్‌కు అంతామంచే జరుగుతుంది.

కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టే లేకపోతే అధికారులతో కలిసి ఎందుకు పర్యటించారో రేవంత్‌రెడ్డి ప్రజలకు, రైతులకు సమాధానం చెప్పాలి. రాబోయేది బీఆ ర్ఎస్ ప్రభుత్వమే అని తెలుసుకొని రేవంత్‌రెడ్డి ఉక్కిరిబిక్కిరి అవుతున్నడు. ఏమి మాట్లాడుతున్నడో ఆయనకే తెలియడం లేదు.

**-వంటేరు యాదవరెడ్డి, ఎమ్మెల్సీ**

# హై కోర్టు తీర్పుతో ధర్మం గెలిచింది



జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టుఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఈ తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు బట్టబయలయ్యాయి. చివరకు ధర్మమే గెలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కోణంలో కమిషన్ ఏర్పాటు చేసి వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేసింది. కాళేశ్వరం నిర్మాణానికి కేంద్ర జలవనరుల సంఘం సహా దాదాపు 16 సంస్థలు అనుమతులు ఇచ్చాయి. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇది ప్రభుత్వ సమష్టి నిర్ణయంగా అమలైంది.

**-- పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే, జనగామ**

**కేసీఆర్‌ను ఇబ్బందులు పెట్టాలనే..**

న్యాయస్థానంలో అంతిమంగా సత్యం, ధర్మం గెలిచింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రైతాంగానికి దక్కిన నైతిక విజయం. రెండున్నరేండ్లుగా రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు, రాజకీయ డ్రామాలన్నీ హైకోర్టు తీర్పుతో బట్టబయలయ్యాయి. కేసీఆర్, హరీశ్‌రావు ప్రతిష్టను మసకబార్చాలని రేవంత్‌రెడ్డి చేసిన కుట్రలు బెడిసికొట్టాయి. తెలంగాణ సమాచారం

**-- చింతా ప్రభాకర్, ఎమ్మెల్యే, సంగారెడ్డి**

**కమిషన్ చట్టాన్ని ఉల్లంఘించింది**

పీసీ ఘోష్ కమిషన్‌పై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. విచారణ కమిషన్ చట్టాన్ని ఉల్లంఘించింది. కాళేశ్వరం ప్రాజెక్టు రీ ఇంజినీరింగ్ విషయాలపై నిష్పక్షపాతంగా విచారణ చేయలేదు. కేవలం ప్రాజెక్టు వ్యతిరేకులు చెప్పిన విషయాలను మాత్రమే నమ్మి నివేదిక తయారు చేసింది. ప్రాజెక్టుకు అనుకూలంగా ఇచ్చిన అఫిడవిట్లు అసలే పట్టించుకోలేదు. హైకోర్టు తీర్పుతో ఇప్పుడు నిజం బయటకు వచ్చింది.

**-- శ్రీధర్‌రావు దేశ్‌పాండే, నీటి రంగ నిపుణుడు**

**ప్రభుత్వ కుట్ర బహిర్గతం**

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పూర్తికాక ముందే అసెంబ్లీలో చర్చించడం, మీడియాకు లీకులు ఇవ్వడం వెనుక ముమ్మాటికీ ప్రభుత్వ రాజకీయ కుట్ర దాగి ఉన్నది. విచారణ ప్రక్రియ అంతా లోపభూయిష్టంగా సాగింది. సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా ఒక పార్టీకి అనుకూలంగా ఈ నివేదిక తయారు చేశారు.తెలంగాణ రైతుల ప్రాణాధారమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిది. కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కమిషన్‌ల పేరుతో కక్షసాధింపు రాజకీయాలు చేయడం సరికాదు. తెలంగాణ సమాచారం

**-కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే, దుబ్బాక**

**హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..**

కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు వెల్లడించిన తీర్పును స్వాగతిస్తున్నాం. కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదనే అంశాన్ని న్యాయస్థానం గుర్తించింది. కక్ష సాధింపుల్లో భాగంగానే తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారు. దేశానికి గర్వకారణంగా, రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసింది.

ప్రజల దాహార్తిని తీర్చిం ది. దేశ నీటిపారుదల రంగంలో సరికొత్త రికా ర్డు సృష్టించింది. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి 17వ లోక్‌సభలో ప్రస్తావించాను. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, అవసరమైన ని ధులు విడుదల చేయాలని గతంలో లోక్‌సభలో కేంద్రాన్ని కోరా.

**-నామా నాగేశ్వర్‌రావు, లోక్‌సభ బీఆర్ఎస్ మాజీ పక్షనేత**

# వృక్షాలను కాపాడుకుందాం




**●లీడ్ ఇండియా ఫౌండేషన్**

**బంజారాహిల్స్, ఏప్రిల్ 22:** ప్రపంచభూమి దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. మొక్కలు నాటడంతో పాటు వృక్షాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నినాదాలు చేశారు. కేబీఆర్ నేషనల్ పార్కుతో పాటు చుట్టుపక్కల ఉన్న వృక్షాలను కాపాడుకోవాలంటూ తాము పదేండ్లుగా పోరాటం చేస్తున్నామని, కోర్టులను సైతం ఆశ్రయించామని పలువురు పర్యావరణ ప్రేమికులు తెలిపారు.గ్లోబల్ వార్మింగ్‌తో భూమికి ఎంతో నష్టం జరుగుతున్నదని, అనేక ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని లీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ ఎన్.సుదర్శన్ ఆచార్య పేర్కొన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేయాలని, ప్లాస్టిక్ బ్యాగ్స్ స్థానంలో చేతిసంచులు వాడాలని కోరారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



**●బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఏప్రిల్ 22:** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో విలీనం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు తలపెట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యంతో కార్మికులు జేఏసీగా ఏర్పాటై, తమ డిమాండ్లు అంగీకరించాలని కోరితే, 41 రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పి, ఏడాది నుంచి ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తున్నదన్నారు.

రాష్ట్రంలో 39వేల మంది కార్మికులు ప్రభు త్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సమ్మెకు ది గితే, పోలీసులతో ప్రైవేటు బస్సులు నడిపిం చేలా చూస్తున్నదన్నారు.


ప్రైవేటు బస్సులకు సం బంధించిన అగ్రిమెంట్లు రద్దు చేస్తామని భయ ందోళనకు గరిచేస్తూ బలవంతంగా నడిపిం చేలా ప్రభుత్వం ఒత్తిడతెచ్చిందన్నారు. బీఆర్ఎస్ తరఫున ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యు లర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సి పల్ చైర్మన్ రాజమౌళి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నవీజ్‌మీరా, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోర. గంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకన్న



**మాజీ కౌన్సిలర్ బానోతు కిషన్,నమస్తే భారత్ :-** మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం కాలనీ వాసి బోర. గంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది వారిని పరామర్శించిన బానోతు కిషన్,మాజీ 3వ వార్డు కౌన్సిలర్ రేఖ వెంకన్న, కరీం, మురళి, పాపయ్య, ఎంకన్న, యాకూబ్, రామయ్య, రమేష్, శ్రీరాములు, జీనక రమేష్, రఘు, సునీల్, సత్యనారాయణ, రామన్న,అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియమైన సోదర సోదరీమణులారా భారతీయులారాతోలుపునూరి రమేష్ గౌడ్ మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా బిజెపి ఓ.బి.సిమోర్చా సోషల్ మీడియా కొ కన్వీనర్




**నమస్తే భారత్ :-**హైదరాబాద్ కాంగ్రెస్ నేత మల్లికార్జున్ కార్గే మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ టెర్రరిస్ట్ అని అవమానించారు ఇది బిజె పి కి ఓ.బీ.సీ సమాజానికి, దేశ భద్రతను బ లోపేతం చేస్తూ మంచి పాలనలో ముందుకు తీసుకెళుతున్న మహా మనిషికి అసహ్యకర మైన అవమానం ఈ కార్గే మతి భ్రమలో పడి, ఎండాకాలంలో వడదెబ్బ తాకినట్టు మూర్ఖమైన మాటలు చెబుతున్నారు. ముందుగా ఆయనను డాక్టర్ వద్దకు చూపించండి ఇలాంటి అగౌరవకరమైన వ్యాఖ్యలు చేస్తున్నాడు ఇంకా ఈ అధ్యక్షుడు ఉంటే, మీ కాంగ్రెస్ పార్టీ బురదలో కలిసిపోయి బూశాశ్వతం కావా ల్సిందే. మీ పార్టీకి ఇలాంటి అర్హత లేరు అతను అధ్యక్షుడు ఉండటం వల్లే మీరు ఎప్పటికీ అధికారం చూడరు కార్గే లాంటి నేతల వల్లే కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నవ్వుకట్టుకుంటోంది, ఓ.బి.సిలు మీ పార్టీని వదిలరు వెంటనే ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి లేదా పబ్లిక్‌లో క్షమాపణ చెప్పాలి.భారతదేశంలో అందరికీ మోడీ దేశ భద్రతను బలోపేతం చేశారు.గీతా మార్గంలో నడిచే మేము ఒక్కసారి అది పక్కపెట్టితే, ఒక్కడు కూడా బయటకు రారు మేము రాముని బాటలో నడుస్తున్నాం మీరు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు.ఓ.బి.సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్గా, తోలుపునూరి రమేష్ గౌడ్ చెబుతున్నాను: మీ అగౌరవ వ్యాఖ్యలకు ఓ.బి.సి సమాజం మౌనంగా ఉండదు.

ఇలాంటి రక్తం ఉడికే మాటలు మళ్లీ అనకండి మీ పార్టీ ఇప్పటికే పతనం అయి ంది.భారత మాతను కాపాడుకోవాలంటేమోడీ నాయకత్వం అవసరంకాంగ్రెస్ అవమానాలు ఆ పాలి ఇలాంటి వాక్యాలు చేస్తే, కాంగ్రెస్ పాతా ళానికి పోవాల్సిందే ఇంకా 50 ఏళ్లు కూడా పరి పాలన రాదు.

# కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలి..

## మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని హైకోర్టు తీర్పుతో స్పష్టమైంది. ఇప్పటికైనా కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలి. పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయ౦ం. న్యాయం గెలిచింది. కమిషన్ విచారణలో ప్రాథమిక నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన ప్రాముఖ్యత లేదని తేలింది. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలకం. బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ట దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్, బీజేపీలు కక్షపూరితంగా వ్యవహరించాయి. ప్రాజెక్టు మరమ్మతులను ఎ కాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేండ్లు ఆలస్యం చేశారు. చివరకు గత్యంతరం లేక ఇప్పుడు పనులు చేపడుతున్నారు. కాంగ్రెస్ రాజ కీయ వేధింపులను పక్కన బెట్టి పాలనపై దృష్టి సారించాలి.తెలంగాణ సమాచారం

ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన 'స్టే' బీఆర్ఎస్ నిజాయితీకి నిదర్శనం. రాజకీయ కక్ష సాధింపు కోసం కాంగ్రెస్ వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను ఆగం చేసింది. రెండున్నరేండ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి.అది పీసీ ఘోష్ కమిషన్ కాదని.. పీసీసీ నివేదిక అని బీ ఆర్ఎస్ పార్టీ చెప్పిందే నిజమైంది. ఇప్పటికైనా మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలి. గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టాలని చూస్తే రేవంత్ సర్కార్‌ను రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవు. ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాష్ట్ర రైతాంగం తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరా టం కొనసాగుతుంది.

**-- ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మంత్రి**

**హైకోర్టు తీర్పుతోనైనా కాంగ్రెస్‌కు బుద్ధిరావాలి**

కాళేశ్వరంపై హైకోర్టు తీర్పుతోనైనా కాంగ్రెస్‌కు బుద్ధిరావాలి. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం లేదని వెలువడ్డ తీర్పును స్వాగతిస్తున్నాం. తెలంగాణ జీవనాధార కాళేశ్వరంపై నిందలు మోపి కేసీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు కాంగ్రెస్, బీజేపీలు చేసిన కుట్రలు పటాపంచల య్యాయి. రెండున్నరేండ్లుగా మరమ్మతులు చేపట్టకుండా కుట్రతోనే అడ్డుకున్నారు. చివరకు గత్యంతరం లేక మరమ్మతులకు సిద్ధమయ్యారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌పై చేసిన ఆరోపణలకు కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి.తెలంగాణ సమాచారం

**-- సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి**


**నివేదికకు చట్టబద్ధత లేదనేది తేటతెల్లమైంది**

కాళేశ్వరం పథకానికి సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తున్నాం. కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వడం అభినందనీయం.విచారణ సందర్భంగా కమిషన్ ప్రాథమిక న్యాయసూత్రాలు, నిబంధనలు పాటించలేదని తీర్పులో పేర్కొనడం నివేదికకు చట్టబద్ధత లేదనేది తేటతెల్లమైంది.

ముఖ్యంగా సెక్షన్ 8 కి ంద ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేవలం ఆ రోపణలు చేయడం సమంజసం కాదని కోర్టు స్పష్టం చేయడం మంచి పరిణామం.

**-- పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ మంత్రి**

# తమిళనాడు, బెంగాల్‌లో నేడే పోలింగ్




**●తమిళనాడులో అన్ని స్థానాలకు, బెంగాల్‌లో152 సీట్లకు ఓటింగ్**

**చెన్నై/కోల్‌కత:** తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతగా 152 అసెంబ్లీ నియోజకవర్గాలకు గురువారం (ఏప్రిల్ 23) పోలింగ్ జరుగనున్నది. మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం ఇక ఓటర్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో తొలి దశలో పోలింగ్ జరగనున్న 152 స్థానాలు ఉత్తర, దక్షిణ బెంగాల్‌లోని కీలక జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఇక తమిళనాడులో ఒకే దశలో పోలింగ్ పూర్తి కానున్నది.

**తమిళనాడులో ముక్కోణపు పోటీ**

తమిళనాడులో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం జరిగింది. సంప్రదాయంగా జరిగే ముఖాముఖీ పోటీకి బదులుగా ఇప్పుడు ముక్కోణపు పోటీ ఏర్పడింది. డీఎంకే నేతృత్వంలోని అధికార సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్(ఎస్‌పీఏ) రెండవ పర్యాయం అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ద్రవిడియన్ మోడల్ పాలనపై తన ప్రచారాన్ని కేంద్రీకరించారు. ఈ కూటమిలో డీఎంకేతో పాటు కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే ఉన్నాయి. ఇక ఏఐఏడీఎంకే నేతృత్వంలో బీజేపీతో కలసి ఎన్‌డీఏ కూటమి తలపడుతున్నది. డీఎంకే ప్రభుత్వంలో అవినీతి, శాంతి భద్రతల పరిస్థితిపై ఎన్‌డీఏ ఫోకస్ పెట్టింది. ఇక మొదటిసారి ఎన్నికల బరిలోకి దిగిన సినీ నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే రెండు ప్రధాన కూటములకు గట్టి పోటీని ఇస్తున్నది.

**బెంగాల్‌లో పోటాపోటీ**

2011 నుంచి అప్రతిహతంగా మూడుసార్లు విజయాన్ని సాధించి నాలుగోసారి అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ పోరాడుతుండగా ఈసారి ఎలాగైనా మమత ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతున్నది. అధికార టీఎంసీ ప్రచారం మమత జనాకర్షణ శక్తిపైనే పూర్తిగా ఆధారపడగా బీజేపీకి చెందిన జాతీయ స్థాయి నాయకులు, కేంద్ర మంత్రులు బెంగాల్‌లో మోహరించి ప్రచారం సాగించారు.

## కోర్టు తీర్పుతో కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలి



: మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశించడంతో న్యాయం గెలిచిందన్నారు.కోర్టు తీర్పుతో నైనా కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలని అన్నారు. తెలంగాణ సమాచారంతెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్,బీజేపీలు అడ్డగోలుగా విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కానీ న్యాయ స్థానాలపై నమ్మకంతో కేసీఆర్ ,హరీష్ రావు పోరాడగా చివరకు నిజం గెలిచిందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్యలు, వేధింపులు మానుకోవాలని హితవు పలికారు. పాలనపై దృష్టి సారించాలని సూచించారు.

## న్యాయం గెలిచినట్టే.. హైకోర్టు తీర్పుపై పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్, ఏప్రిల్ 22 : కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్టేనని ఆమె పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు.తెలంగాణ సమాచారంముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని ఆమె విమర్శించారు. న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం



ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నారు.

## హైదరాబాద్ జూ పార్కులోకి అరుదైన జంతువు.. చూసేందుకు ఎగబడుతున్న జనం

హైదరాబాద్ : హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మక నెహ్రూ జూ పార్కులో ఇప్పటికే అనేక జంతువులు, పక్షులు ఉన్నాయి. నగర వాసుల కోసం ఎప్పటికప్పుడు కొత్త జంతువులను, పక్షలను ఇతర సరీసృ పాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు అధి కారులు. అయితే ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో సాధారణంగా జూ పార్క్ కు వచ్చేవారి సంఖ్య రెట్టింపు అవుతోంది. ఇక తాజాగా యానిమల్ ఎక్స్ ఛేంజ్ ప్రోగ్రామ్ లో భాగంగా ఇతర జూ పార్క్ ల నుంచి అరుదైన జంతువులు, పక్షులను తీసుకురానున్నారు అధికారులు. ఈ విషయాన్ని తెలంగాణ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎలుసింగ్ మేరు తెలిపారు. ఇక నెహ్రూ జూ పార్క్ లోని కొత్తగా తీసు కొస్తున్న జంతువుల్లో జీబ్రాలు, వాల్లబీస్, మాండ్రిల్స్, గిబ్బాన్స్ తో పాటు ఇతర మరికొన్ని జంతువులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.అయితే ఇతర జూ పార్కుల నుంచి తీసుకొచ్చిన ఈ జంతువులను వెంటనే పర్యటకుల సందర్శనకు ఉంచకుండా 45 రోజుల పాటు ఇక్కడి వాతా వరణాన్ని అలవాటు పడేందుకు క్వారెంటైన్ లో ఉంచుతారు. ఆ తర్వాతే ఈ జంతువులను చూసేందుకు ప్రజలను అనుమతిస్తారు. పూ ర్తిగా ఆ జంతువులు ఆరోగ్యంగా ఉం డేందుకే అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఇక ఇటవల నెహ్రూ జూ పార్క్ లోకి మాండ్రిల్స్ కో తులు వచ్చిన విషయం తెలిసిందే.ఎక్స్ ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా వాటిని జంషెడ్ పూర్ జూ నుంచి తీసుకొచ్చారు. అం దుకు బదులుగా మన దగ్గర



ఉన్న ఒక జత ఆఫ్రికన్ సింహాలను అక్కడకు తరలించారు. ఇలా ఒక జూ పార్క్.. మరో జూ పార్క్ తో ఎక్స్ ఛేంజ్ కార్యక్రమంలో ఏళ్ల తరబడి నడుస్తోంది. ఇక నెహ్రూ జూ పార్క్ లోకి కొత్త జంతువులు వచ్చిన సమాచారంతో ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అందులోనూ వేసవి సెలవులు కావడంతో రానున్న రోజుల్లో పర్యటకుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తు న్నారు.మరోవైపు వేసవి కారణంగా జూ పార్క్ లోని జంతువులు, పక్షులు, మొసళ్లు, సరీసృ పాలు ఇబ్బంది పడకుండా వాటికి ఎప్ప టికప్పుడు నీటి సదుపాయం కల్పించడంతో పాటు పైపులతో స్నానం చేపిస్తున్నట్లు అధి కారులు పేర్కొన్నారు. జంతువులు ఉన్న ప్రదే శాల వద్ద స్ప్రింక్లర్స్, మిని రెయిన్ గన్స్, కూల ర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న కాల ంలో ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్న తరుణంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే జంతువులకు వడదెబ్బ తగలకుండా పేర్కొన్నారు.

## రేపటి నుంచి ఆర్టీసీ ఆందోళన ఉధృతం..మహాధర్నాకు జేఏసీ పిలుపు

హైదరాబాద్ : తమ డిమాండ్లను పరిష్క రించాలని కోరుతూ టీజీఎస్ ఆర్టీసీ ప్రారంభించిన సమ్మెను రేపటి నుంచి మరింత ఉధృతం చేసేందుకు సన్నహాలు ప్రారంభించింది. గురువారం అన్ని ఆర్టీసీ డిపోల ఎదుట మహాధర్నాను నిర్వహించాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వం, యాజమాన్యం సమ్మె డిమాండ్లను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తూ దాటవేత ధోరణి అవలంబిస్తూ, ప్రజలను ఆర్టీసీ కార్మిక వర్గాన్ని తప్పుదారి పట్టిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం వేసిన కమిటీ అధికారులే ఇప్పటికిప్పుడు సమస్యలు పరిష్కరించలేమని చేతులెత్తేయడం వల్ల విధిలేని పరిస్థితుల్లో సమ్మెను ప్రారంభించవలసి వచ్చిందని వెల్లడించారు.ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రభుత్వం లో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేసేంతవరకు, 2021



వేతన సవరణ 30 శాతం తగ్గకుండా అమలు చేసేంతవరకు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దుచేసి ఇతర జోన్లకు ఉద్యోగులను బదిలీ చేసే ఉత్తర్వులను రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, అన్ని యూనిట్లు, అన్ని వర్క్ షాప్ లలో మహాధర్నాలను జయప్రదం జేయాలని జేసీసీ నాయకులు కోరారు.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే




కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ నిమిత్తం ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో తెలంగాణ హైకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. ఈ కమిషన్ సమ ర్పించిన నివేదిక ఆధారంగా అప్పటి ప్రభుత్వ పెద్దలు మరియు సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభు త్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. విచారణ ప్రక్రియలో సహజ న్యాయ సూత్రాలను విస్మరించారని, నిబంధనలకు విరుద్ధంగా విచారణ సాగిందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా విచారణ కమిషన్ల చట్టంలోని సెక్షన్ 8బీ, 8జ ప్రకారం బాధ్యులకు నోటీసులు ఇచ్చి వారి వివరణ తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియను సరిగ్గా అనుసరించలేదని పిటిషనర్లు చేసిన వాదనతో న్యాయస్థానం ఏకీభవి ంచింది. తెలంగాణ సమాచారంకాళేశ్వరం బ్యారేజీల వైఫల్యాలపై ప్రస్తుత తీసుకుంది.

## హైదరాబాద్ టూ కర్ణాటక టూర్.. రూ. 13వేలకే ఆ ప్రదేశాలన్నీ.. సమ్మర్ లో ఫుల్ ఎంజాయ్..

హైదరాబాద్ :దక్షిణ భారత్ లో కర్ణాటక ఎంతో ప్రాము ఖ్యతను చాటుకుంది. కర్ణాటకలో ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ప్రస్తుతం వేసవి సెలవులు రావడంతో పిల్లాపాపలతో కలిసి ఏదైనా వెకేషన్ కు వెళ్లాలని అనుకుం టున్నా రా..? అయితే మీకో గుడ్ న్యూస్ తెలుగు రాష్ట్రాలకు పక్కనే ఉన్న కర్ణాటకలో ఇప్పుడు తక్కువ ధరకే అద్భుతమైన టూర్ ప్యాకేజీని అందిస్తోంది రైల్వే శాఖ. కేవలం రూ. 13 వేలతోనే ఆ ప్రదేశాలన్నీ చుట్టి వచ్చే అవకాశం కల్పిస్తోంది. మరి ఈ టూర్ కు సంబంధించిన పూర్తి



వివరాలు ఇక్కడ ఉన్నాయి.కర్ణాటకలో ప్రముఖ ఆలయాలతోపాటు అనేక పర్యాటక ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుతం సమ్మర్ సెలవులు కావడంతో తక్కువ ధరకే కర్ణాటక టూర్ ప్యాకేజీని అందిస్తోంది. ఇండియన్? రైల్వే క్యాటరింగ్? అండ్? టూరిజం కార్పొరేషన్ సంస్థ. కేవలం రూ. 13 వేలకే ఫ్యామిలీతో కర్ణాటకలోని అనేక టూరిస్టు ప్రాంతాలను చుట్టేసి రావచ్చు. మెమోరీస్ ఆఫ్ మైసూర్ అనే పేరుతో ఐఆర్సీటీసీ ఈ అద్భుతమైన టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. మరి ఈ టూర్ ప్యాకేజీ ఎన్ని రోజులు ఉంటుంది..? ఏఏ ప్రాంతాలను కవర్ చేయొచ్చు..? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి.కర్ణాటక టూర్ లో భాగంగా మొదటిరోజు హైదరాబాద్ లోని కాచిగూడ స్టేషన్ నుంచి రాత్రి 7 గంటలకు రైలు స్టార్ట్ అవుతుంది. రాత్రంతా జర్నీ చేసిన తర్వాత రెండోరోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మైసూర్ రైల్వే స్టేషన్ కు చేరుకుంటారు. ఆ తర్వాత టిప్పు సమ్మర్ ప్యాలెస్, శ్రీరంగపట్నం చూస్తారు. సాయంత్రం మైసూర్ ప్యాలెస్ ను సందర్శిస్తారు. ఇక మూడోరోజు నంజన్ గుడి ఆలయం, సోమనాథ్ పురం టెంపుల్ ను సందర్శిస్తారు. రాత్రికి మైసూర్ లోనే బస ఉంటుంది.ఇక నాలుగోరోజు బేలూర్ సందర్శన ఉంటుంది.

## ఆర్టీసీ సమ్మె వేళ మెట్రో కీలక నిర్ణయం స్పెషల్ సర్వీసులు,టైమింగ్స్..



హైదరాబాద్ :ఆర్టీసీ సమ్మె సామాన్యులకు సమస్యగా మా రింది. డిపోల్లో బస్సులు నిలిచిపోయాయి. ఆటోలు.. క్యాబ్ ఓనర్లు ప్రయాణీకుల అవసరం అవకాశంగా మలచుకుంటున్నారు. ఇష్టా నుసారం ఛార్జీలు వసూలు చేస్తున్నారు. సెట్విన్ సర్వీసులు రోడ్ల మీదకు వచ్చాయి. ప్రభుత్వం సమ్మె విరమణ చేయాలని కార్మిక సంఘాలను కోరుతోంది. కార్మికులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరిస్తేనే సమ్మె విరమిస్తామని తేల్చి చెబుతున్నారు. దీంతో.. హైదరాబాద్ నగ రంలో మెట్రో సేవలు పెంచేందుకు మెందుకు వచ్చింది. మెట్రో వేళలను పొడించింది.ఆర్టీసీ సమ్మె ప్రభావం హైదరాబాద్ నగరంలో ఎక్కు వగా ఉంది. నిత్యం లక్షలాది మంది ఆర్టీసీ బస్సుల ద్వారానే గమ్య స్థానాలకు చేరుకుం టారు. దీంతో.. సమ్మె కారణంగా ప్రభుత్వం ప్రయివేటు వాహనాలకు నగరంలో అనుమతి ఇస్తోంది. క్యాబులు.. ఆటోలు భారీగా ఛార్జీలు వసూలు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో మరో సారి ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చ లకు సిద్ధమైంది. ఇటు ప్రయాణీకులు ఎండల తీవ్రత వేళ బస్సులు లేక ఇబ్బందులు పడు తున్నారు. దీంతో.. మెట్రో ప్రయాణీకుల కోసం కీలక ప్రకటన చేసింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కీలక నిర్ణయం తీస ుకున్నారు. మెట్రో రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలని నిర్ణయించారు. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడప నున్నట్లు మెట్రో అధికారులు వెల్లడి ంచారు .మెట్రో తాజా ప్రకటనతోతాజా నిర్ణయం మే రకు మియాపూర్– ఎల్. బి.నగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల విరామంతో, అలాగే నాగోల్– రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల విరామంతో రోజంతా నడపనున్నట్లు తెలిపారు.

## హైకోర్టు తీర్పుతో నైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలి : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



హైదారబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను చూసైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జీవధార కాళేశ్వరం మీద నిందలు మోపి బీఆర్ఎస్ , కేసీఆర్ ప్రతిష్ట దెబ్బ తీసేందుకు కాంగ్రెస్, బీజేపీ వాడుకున్నాయని ఆరోపిం చారు. తెలంగాణ సమాచారంప్రాజెక్ట్‌ను రెండున్నరేళ్లు మరమ్మతులు చేపట్టకుండా అడ్డుకున్నారు. చివరకు గత్యంతరం లేక మరమ్మతులు చేపడుతున్నారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్ మీద చేసిన ఆరోపణలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుపై ఆయన హర్షణీయం వ్యక్తం చేశారు.

## అప్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థను తాకట్టు పెడుతోంది




హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు కోసం మార్క్‌ఫెడ్ సంస్థను కూడా తాకట్టు పెడుతుంది అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పౌర సరఫరాల శాఖకు అప్పు దొంకకపోతే, మార్క్‌ఫెడ్ సంస్థను అడ్డ పెట్టుకుని 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కోసం రూ.22,700 కోట్ల అప్పు తీసుకొచ్చారన్నారు. మక్కజొన్నలు కొనుగోలు చేసే మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా ప్యాడీ కొనుగోలుకు అప్పు తెస్తే మరి మక్కజొన్న కొనేందుకు డబ్బులు ఎక్కడినుండి తెస్తారు? అని ప్రశ్నించారు.రైతుల వద్ద కొనుగోలు చేసిన మూడు నెలల తర్వాత డబ్బులు ఇస్తామని చెప్పడం మోసం కాదా? అని మండిపడ్డారు. మక్కజొన్న కొనుగోళ్లు మొదలయి 23 రోజులు గడుస్తున్నా ఇంతవరకు జీవో విడుదల చేయకపోవడం వెనుక రహస్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ సమ్మె వేళ ప్రయాణీకులకు ఊరట, ప్రభుత్వం తాజా నిర్ణయంతో..

హైదరాబాద్ :తెలంగాణలో ఆర్టీసీ సమ్మె మొదలైంది. అన్ని డిపోల్లో బస్సులు నిలిచి పోయాయి. ఆర్టీసీ కార్మికుల నిరసనలు హోరెత్తుతున్నాయి. తమ డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె విర మించేది లేదని ఆర్టీసీ జేఏసీ తేల్చి చెప్పింది. సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యల పైన ఫోకస్ చేసింది. హైద రాబాద్ నగ రంలో ప్రయివేటు సర్వీసులను అం దుబా టులో ఉంచింది. సమ్మె వేళ క్యాబ్ లలో.. ఆటోలు ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణ యం తీసుకుంది. ఇదే ఇప్పుడు ప్రయా ణీకు లకు కొంత రిలీఫ్ గా కనిపి స్తోంది.తెలంగాణ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు నిలిచి పోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంతో





నిన్న(మంగళవారం) జరిగిన చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే బస్సులను నిలిపివేశారు.దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి. ఆర్టీసీ బస్సు లు నడవకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు 4 వారాల సమయం కోరగా, దీనిని జేఏసీ ఖరాఖండిగా తిరస్కరించింది. ప్రభుత్వం 'ఎస్మా' ప్రయోగించి తమను భయపెట్టాలని చూస్తోందని, అయితే ఎటువంటి బెదిరింపులకు లొంగబోమని కార్మిక సంఘాలు తేల్చి చెప్పాయి. డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం ఈ రోజు మరో సారి కార్మిక సంఘాలతో చర్చల కు సిద్ధం అవుతోంది. కాగా.. ప్రత్యామ్నాయ చర్యల పైనా ప్రభుత్వం ఫోకస్ చేసింది.ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వం మరోసారి చర్చలు

హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఆర్టీసీ సర్వీసుల్లో ప్రయాణం పైనే ఆధారపడతారు. దీంతో, అటు మెట్రో, ఎంఎంటీస్ సర్వీసుల పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. సర్వీసులను పెంచాలని తాజాగా సూచనలు చేసింది. అదే విధంగా సెట్విన్ బస్సులను రోడ్ల పైకి తీసుకొచ్చింది. ప్రయివేటు రవాణా వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన బస్సులు రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. వేసవి సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి సమస్యలు మొదలు అయ్యాయి. ఏపీ జిల్లాలకు వెళ్లే వారి కోసం ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. కాగా.. ఉద్యోగుల డిమాండ్లలో కీలకంగా ఉన్న ఐఆర్ పైన ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలుస్తోంది. అందులో భాగ ంగా ముందుగా ఐఆర్ ఎంత శాతం ప్రకటిస్తే.. సమస్య పరిష్కారం అవుతుందనే అం చనాల పైన కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# మళ్లీ తెరపైకి పీపీపీ మెడికల్ కాలేజీలు..! చంద్రబాబు డెడ్ లైన్ ఇదే..

**అమరావతి** :ఏపీలో మరోసారి పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వ్యవహారం తెరపైకి వస్తోంది. గతంలో మెడికల్ కాలేజీల నిర్మాణ పనుల్ని పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలిచినా విపక్ష వైఎస్సార్సీపీ హెచ్చరికల నేపథ్యంలో టెండర్లు రాలేదు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీల నిర్మాణం మూలన పడింది. దీన్ని తిరిగి గాడినపెట్టేందుకు వీలుగా సీఎం చంద్రబాబు ఇవాళ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో పీపీపీ




విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు.. అధికారులను ఆదేశించారు.

ముందుగా ఫేజ్ 1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. అలాగే ఫేజ్ 2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే 7 పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026–31 త్వరలోనే తీసుకురావాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్–ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి–వీఈఆర్‌లో మెడిసిటీల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని ఆదేశించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం పీపీపీ విధానంలో వద్దని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కానీ లేకపోతే కేంద్ర నిధులతో చేపట్టాలని విపక్ష వైఎస్సార్సీపీ పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో కాలేజీల నిర్మాణానికి మళ్లీ టెండర్లు పిలవాల్సి ఉంది.

## జగన్ ఉద్యోగుల పాలిట నరరూప రాక్షసుడు : అశోక్ బాబు

**అమరావతి** :ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు జగన్ ప్రభుత్వం హయాంలోనే వెంకట్రామిరెడ్డి సస్పెండ్ అయ్యారని ఏపీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు తప్పు చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ నిజం ఒప్పుకుంటున్నాడని, ఎందుకంటే ఆయన చేసిన తప్పులకు జైల్లో పెట్టకుండా చంద్రబాబు తప్పు చేశారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఆ తప్పు చేయడంవల్లే జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అశోక్ బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. 2024 ఏప్రిల్ 2న ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కాండక్ట్ రూల్స్‌ను బ్రేక్ చేసి కాకర్ల వెంకట్రామిరెడ్డి, చల్లా చంద్రయ్యలు




వైసీపీ జెండాలు పట్టుకొని కడప జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల్లో వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారని ఆరోపించారు. అవినీతి, పనిపట్ల నిబద్ధత లేకపోవడం, పనిచేయకపోవడం వంటి వాటికి కాండక్ట్ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. 2024 ఏప్రిల్ 2న బద్వేల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్‌కు రిపోర్ట్ పెట్టారని, దాంతో అదే రోజున 137/2024, 81/2024, 116 /2024, 166/2024 గుర్తుచేశారు.

## తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు : టీటీడీ ఈవో



**అమరావతి** :తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు, ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు. భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు. తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు ఆదేశించారు.

## ఉమ్మడి ఏపీ మాజీ సీఎం కన్నుమూత. నాదెండ్ల భాస్కరరావు ఇకలేరు

**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు (90) ఇకలేరు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్ర గురించి ప్రస్తావన వస్తే నాదెండ్ల భాస్కరరావు పేరు కచ్చితంగా వినిపిస్తుంది. ముఖ్యంగా 1984లో జరిగిన రాజకీయ పరిణామాలు సంచలనం సృష్టించాయి. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) గుండె శస్త్రచికిత్స కోసం అమెరికా వెళ్లిన సమయంలో, నాదెండ్ల భాస్కరరావు అనూహ్య రీతిలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. అయితే, ఆ ప్రభుత్వం కేవలం ఒక నెల రోజులు (31 రోజులు) మాత్రమే మనుగడ సాగించింది.



దీంతో రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన రికార్డుల్లో నిలిచిపోయారు. రాజకీయ ప్రస్థానం. .నాదెండ్ల భాస్కరరావు కేవలం మాజీ సీఎం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగా, ఎన్టీఆర్ వెన్నంటి ఉండి వ్యూహకర్తగా వ్యవహరించారు. 1983లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత చోటుచేసుకున్న రాజకీయ సమీకరణాల వల్ల ఆయన కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. 1998లో కాంగ్రెస్ తరపున ఖమ్మం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు .ముగిసిన రాజకీయ శకం..న్యాయవాద వృత్తి నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించి, అతి తక్కువ కాలంలోనే రాష్ట్ర రాజకీయ గమనాన్ని మార్చగలిగిన శక్తివంతమైన నేతగా నాదెండ్ల గుర్తింపు పొందారు. ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో కీలక నేతగా, మంత్రిగా కొనసాగుతున్నారు. నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు సంతాపం..
మాజీ సీఎం నాదెండ్ల భాస్కర రావు మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. భాస్కరరావు తనయుడు, క్యాబినెట్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు శాంతి చేకూరా

# వేసవి సెలవుల పై విద్యాశాఖ కీలక ఉత్తర్వులు, తాజా మార్పులు..

**అమరావతి** :వేసవి సెలవుల ప్రారంభం వేళ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. గతం కంటే భిన్నంగా ఈ సారి సెలవుల పైన ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అన్ని జిల్లాల విద్యా శాఖ అధికారులు ఈ మేరకు మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మే 2 లేదా 3వ తేదీల్లో పదో తరగతి ఫలితాల విడుదలకు వీలుగా విద్యా శాఖ కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో తిరిగి విద్యా సంవత్సరం ప్రారంభం.. తీసుకోవాల్సిన చర్యల పైనా ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీ విద్యా శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులను విద్యాశాఖ ఖరారు చేసింది. దాదాపు 48 రోజులు విద్యార్థులకు సెలవులుగా నిర్ధారించింది. ఈ



నెల 23వ తేదీ స్కూళ్లకు చివరి వర్కింగ్ డే. ఇక వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట తిరగడం, ఎండలో ఇబ్బందులకు గురి కాకుండా పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను ప్రకటించారు. పది ఫలితాల పైన తుది కసరత్తు జరుగుతోంది. మే తొలి వారంలో పది ఫలితాలు వెల్లడి కానున్నాయి. అదే విధంగా వేసవి సెలవుల ప్రారంభం వేళ ప్రభుత్వం జిల్లాల విద్యా శాఖ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసింది. జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ తరగతులు రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతాయి. ప్రభుత్వం మార్గదర్శకాలు ఇక.. పాఠశాలలకు జూన్ 12 నుంచి తిరిగి తరగతులు ప్రారంభం కానున్నాయి. కాగా.. ఈ సారి వేసవి సెలవుల్లో విద్యార్థుల దినచర్యపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సముద్రం, నదులు, సరస్సులు, చెరువులు, కుంటల వద్దకు విద్యార్థులు స్నానానికి వెళ్లని వ్వవద్దని అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి తాపం ఎక్కువగా ఉన్నందున, బయట ఆడుకునే సమయంలో విద్యార్థులు చేస్తున్నారు.

## ఏపీలో వడగాల్పులు తీవ్రం ఈ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత

**అమరావతి** :ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదు. ఉపరితల ఆవర్తనం వల్ల మొన్నటివరకు వర్షాలు పడ్డాయి గానీ ఇప్పుడు పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది .ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీల ఎండ కాయడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవుతున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఈ రెండు



నెలల్లో ఎండ తీవ్రత 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. ఈ అంచనాలను నిజం చేస్తూ మంగళవారం నాడు తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక్కడ 44.4 డిగ్రీల సెల్సియస్ మేర ఎండ కాసింది. జిల్లాలోని 288 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత రికార్డయింది. నేడు శ్రీకాకుళం– 19, విజయనగరం– 21, పార్వతీపురం మన్యం– 3, అల్లూరి సీతారామరాజు– 4, పోలవరం– 5, విశాఖ– 1, అనకాపల్లి– 15, కాకినాడ– 6, తూర్పు గోదావరి– 2మండలాల్లో తీవ్ర వడ గాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వడ గాల్పులు తీవ్రతరమౌతోన్నందున ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించింది. బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని పేర్కొంది. ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపీ లేదా కర్చీఫ్, తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలని, ఎండ తీవ్రత కళ్లపై పడకుండా ఉండేలా సన్ గ్లాసెస్ ఉపయోగించాలని సూచించింది. కాగా నేడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

## చంద్రబాబు బయోపిక్ ప్రముఖ దర్శకుడు ప్రకటన, ప్రధాన పాత్రల్లో..

**అమరావతి** : ముఖ్యమంత్రి చంద్రబాబు బయోపిక్ సిద్ధం అవుతోంది. చంద్రబాబు జీవితంలోని ముఖ్యమైన సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కించేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు దర్శకుడు భానుశంకర్ ప్రకటన చేసారు. 'రాజధాని ఫైల్స్' చిత్రంతో అమరావతి రైతుల త్యాగాన్ని, రాజధాని అవసరాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించి ప్రశంసలు అందుకున్న భాను ప్రకాశ్ ఇప్పుడు సీఎం చంద్రబాబు బయోపిక్ తీయాలని డిసైడ్ అయ్యారు. కాగా, చంద్రబాబు సహా.. బయోపిక్ లో ఇతరుల పాత్రల కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు బయోపిక్ వెండి తెర పైకి రానుంది. ఈ మేరకు రాజధాని ఫైల్స్ దర్శకుడు భాను శంకర్ ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని దర్శకుడు భాను వెల్లడించారు. సామాన్యుడిగా జీవితం ప్రారంభించి ప్రపంచం మెప్పుపొంది, దార్శనికుడిగా ఎదిగిన



చంద్రబాబు ఎదిగిన ప్రయాణం దేశంలోని ప్రతీ పౌరుడికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. చంద్రబాబు జీవితంలోని ప్రతి అడుగూ ప్రజాక్షేమం కోసమేనని, ఆయన ప్రతీ ఆలోచన భావితరాల భవిష్యత్తు కోసమేనని వివరించారు. చంద్రబాబు జీవితంలో జరిగిన ప్రతీ ఘట్టంలో ఒక ఉద్వేగం, ఒక సంఘర్షణ ఉందని ఆ ఉద్వేగాల సమాహారమే ఈ బయోపిక్ గా ఉంటుందని భాను శంకర్ వివరించారు. చంద్రబాబు జీవితంలోని ప్రధాన అంశాల ఆధారంగాఈ బయోపిక్‌లో చంద్రబాబు నాయుడు జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను చూపించనున్నారు. చిన్న స్థాయి నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం, క్రమంగా రాజకీయాల్లో ఎదుగుతూ రాష్ట్ర నాయకుడిగా మారిన తీరు ఈ సినిమాలో ప్రధానంగా ఉంటుంది. ఆయన తీసుకున్న నిర్ణయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, ప్రజల కోసం చేసిన పనులు..అంశాలను సులభంగా అర్థమయ్యేలా చూపించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. కాగా.. ఇందులో ముఖ్యమంత్రిగా సాధించిన మైలు రాళ్లు.. ప్రతిపక్ష నేతగా చేసిన యాత్రలు.. నందమూరి కుటుంబంతో బంధం, అలిపిరి లో జరిగిన దాడి తో పాటుగా జగన్ హయాంలో జరిగిన అరెస్ట్.. ఆ తరువాత పవన్ తో కలిసి అధికారం లోకి వచ్చే వరకు ఈ బయోపిక్ లో చూపించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, చంద్రబాబు పా

## ఏపీలో బిల్డర్లకు సర్కార్ భారీ గుడ్ న్యూస్..! 50 శాతం డిస్కౌంట్..!



**అమరావతి** :ఏపీలో స్థిరాస్తి, భవన నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఖాళీ స్థలాలకు ఇప్పటివరకూ చెల్లిస్తున్న పన్నులో భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సగం పన్ను మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో చేసిన చట్ట సవరణకు కార్యరూపం ఇస్తూ ఇవాళ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భవన నిర్మాణదారులకు ఊరట లభించబోతోంది.
రాష్ట్రంలోని ఖాళీ స్థలాలకు పన్ను చెల్లింపులో సవరణలు చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్నులో కేవలం 50 శాతం మాత్రమే చెల్లించేలా చట్టంలో ప్రభుత్వం ఇప్పటికే సవరణలు చేసింది.
అసెంబ్లీ ఆమోదించిన చట్ట సవరణకు అనుగుణంగా ఇవాళ ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీని ప్రకారం భవనం నిర్మాణం ప్రారంభం నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చే వరకూ ఖాళీ స్థలం పన్ను లో 50 శాతం రాయితీ ఇవ్వబోతున్నారు
ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది తక్షణం అమల్లోకి వస్తుంది. రాష్ట్రంలో భవన నిర్మాణాలు జరగకుండా ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ వాటికి పూర్తి పన్ను చెల్లించాల్సి రావడంపై ఎప్పటి నుంచో భవన నిర్మాణదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్డర్లు ఈ మేరకు పన్నులో మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే కాకుండా అసెంబ్లీలో చట్ట సవరణ కూడా చేసింది. ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు కూడా జారీ కావడంతో బిల్డర్లకు
ఆ మేరకు ఊరట లభిస్తుంది.

## జగన్ సహా వైసీపీ నాయకులంతా అరాచకవాదులు : గోరంట్ల



**అమరావతి** :అధ్యక్షుడు జగన్ సహా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా అరాచకవాదులుగా మారారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర విమర్శ చేశారు. ఆ పార్టీ నేతలు అందరూ హత్యా రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. గోరంట్ల రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఓ వర్గాన్ని విమర్శించినట్లు సాక్షి మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని గోరంట్ల మండిపడ్డారు. నా వ్యాఖ్యలను వక్రీకరించి రాస్తున్నారని విమర్శించారు. తప్పుడు రాతలతో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించొద్దని కోరుతున్నానని సాక్షి మీడియాను ఉద్దేశించి అన్నారు. తనపై తప్పుడు రాతలు రాసినందుకు సాక్షి మీడియా క్షమాపణలు చెప్పాలని గోరంట్ల డిమాండ్ చేశారు.

## జగన్ సన్నిహిత నేతకు బిగిస్తున్న ఉచ్చు, కుమారుడితో సహా లిస్టులో నెక్ట్స్..

**అమరావతి** :ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లిక్కర్ కేసు కొత్త మలుపు తీసుకుంటోంది. ఇప్పటికే పలువురు వైసీపీ ముఖ్య నేతల విచారణ.. అరెస్ట్ చేసిన సిట్ తాజాగా మాజీ మంత్రి.. మాజీ ఎంపీగా వ్యవహరించిన ఆయన కుమారుడుకు నోటీసులు జారీ చేసింది. లిక్కర్ అక్రమ రవాణా కేసులో విచారణకు హాజరు కావాలని సూచించింది. అక్రమాల విచారణలో వారి ప్రమేయం పైన ఆధారాలు సేకరించిన సిట్.. ఇప్పుడు వీరిద్దరి విచారణ సమయంలో తీసుకునే నిర్ణయాల పైన రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో లిక్కర్ రవాణా కాంట్రాక్టు, టెండర్లలో అక్రమాలకు సంబంధించి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు, ఆయన కుమారుడు సునీల్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీచేశారు. విజయవాడ కమిషనర్ కార్యాలయంలోని సిట్ ఆఫీసుకు గురువారం(23న) హాజరు కావాలని ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని నివాసంలో వారు లేకపోవడంతో అధికారులు ఆ ఇంటి గోడకు నోటీసులు అంటించారు. సిట్ నోటసులు.. కీలక నిర్ణయాలుకాగా, మద్యం రవాణాచేసే కాంట్రాక్టుల్లో రూ.200 కోట్ల నుంచి 400 కోట్ల వరకు దోచుకున్న వ్యవహారంలో సీఐడీ గత నెలలో కేసు నమోదు చేసింది. ఇదే సమయంలో మద్యం కుంభకోణం కేసులో



ఐఏఎస్ మాజీ అధికారి ధనుంజయ రెడ్డి, ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవ రెడ్డిని ప్రాసిక్యూషన్‌కు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆయా విభాగాలకు సిట్ లేఖలు రాసింది. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే వీరిద్దరినీ సిట్ అధికారులు అరెస్ట్ చేయగా... ప్రస్తుతం బెయిల్‌పై విడుదలయ్యారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

## పంగోలిన్‌ను అక్రమంగా తరలిస్తూ అటవీ అధికారులకు చిక్కిన స్మగ్లర్స్..



**న్యూఢిల్లీ:** అంతరించిపోతున్న జీవుల జాబితాలో ఉన్న పంగోలిన్ అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అటవీ అధికారులు అదుపులోకి తీసుకునా న్నరు. వారి నుంచి బతికి ఉన్న పంగోలిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పంగోలిన్‌ను అక్రమంగా తరలిస్తున్నారని తమకు అందిన పక్కా సమాచారం మేరకు తాము నిఘా వేసి నిందితులను పట్టుకున్నామని పోలీసులు తెలి పారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ స్మగర్లను పట్టుకున్నట్లు అక్కడి పోలీసులు చెప్పారు. పంగోలిన్‌లు, పులి చర్మాలు, ఏనుగు దం తాలను అక్రమంగా తరలిస్తు న్నారని సమా చారం అందడంతో తాము నిఘా పటిష్టం చేశామని రాయ్‌పూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రప్రకాశ్ మహోబియా అన్నారు. మూడు వారాలు ముఠాను వెంబండించి కొనుగోలు దార్లుగా నటించి పట్టుకున్నామని చెప్పారు. అయితే కొందరు తమకు తాము అమ్మడానికి వచ్చామని, వాటిని ఎక్కడి నుంచి తెచ్చారో తమకు తెలియదని స్మగ్లర్లు చెప్పినట్లు వెల్లడించారు. కాగా, అంతరించిపోతున్న జీవుల జాబితాలో ఉన్న ఈ పంగోలిన్‌ను
తెలంగాణలో అలుగు అంటారు.

# అప్పు ఇచ్చేందుకు నిరాకరణ.. రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని హత్య చేసిన దంపతులు


**న్యూఢిల్లీ:** రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని దంపతులు అప్పు అడిగారు. ఆయన నిరాకరించడంతో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని హత్య చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 63 ఏళ్ల మాధో రామ్ రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగి. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడుతో కలిసి మందిర్ మార్గ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు.కాగా, ఏప్రిల్ 19 ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంటి మొదటి అంతస్తులోని గదిలో కత్తి గాయాలతో మాధో రామ్ పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అతడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు మాధో రామ్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. అలాగే స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించారు. దీంతో భార్యాభర్తలైన ఆజాద్ అలియాస్ జాజు, అతడి భార్య రుబీనాను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.కాగా, గోల్ మార్కెట్




ప్రాంతంలో నివసించే ఆజాద్ టైలర్‌గా పనిచేస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆదివారం సాయంత్రం అప్పు కోసం మాధో రామ్‌ను అతడు కలిసినట్లు చెప్పారు. డబ్బు ఇచ్చేందుకు నిరాకరించడంతో వారి మధ్య వాగ్వాదం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆజాద్ కత్తితో మాధో రామ్‌ను పొడిచి పారిపోయినట్లు వివరించారు.అయితే ఆజాద్ భార్య రుబీనా సాక్ష్యాలను నాశనం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. రక్తం మరకలు ఉన్న ఆజాద్ దుస్తులను ఆమె ఉతికిందని చెప్పారు. నేరాన్ని అంగీకరించిన నిందితులైన భార్యాభర్తలను అరెస్ట్ చేసినట్లు పోలీస్
అధికారి వెల్లడించారు.

## భారత్‌కు వచ్చే నౌకతో పాటు రెండింటిని ఐఆర్‌జీసీ స్వాధీనం.. ఇరాన్‌కు తరలింపు

**టెహ్రాన్:** భారత్‌కు వస్తున్న కార్గో షిప్‌తో పాటు మరో నౌకను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నౌకాదళం స్వాధీనం చేసుకున్నది. హోర్ముజ్ జలసంధి దాటేందుకు ప్రయత్నించిన ఆ రెండు వాణిజ్య నౌకలను ఇరాన్ తీరానికి తరలించింది. బుధవారం ఉదయం హోర్ముజ్ జలసంధిని దాటడానికి ప్రయత్నించిన రెండు నౌకలను ఐఆర్‌జీసీ స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. 'ఈ ఉదయం హోర్ముజ్ జలసంధిలో నిబంధనలను ఉల్లంఘించిన రెండు నౌకలను ఐఆర్‌జీసీ నౌకాదళం గుర్తించి నిలిపి వేసింది. ఆ రెండు నౌకలను ఐఆర్‌జీసీ నౌకాదళం స్వాధీనం చేసుకుని ఇరాన్ తీరానికి మళ్లించింది' అని ఐఆర్‌జీసీ ప్రకటించిందినట్లు



ఏఎఫ్‌పీ పేర్కొంది.కాగా, ఐఆర్‌జీసీ స్వాధీనం చేసుకున్న రెండు నౌకలను ఎంఎస్‌సి ఫ్రాన్సెస్కా, ఎపామినోండాస్‌గా గుర్తించారు. మెరైన్ ట్రాఫిక్ వెబ్‌సైట్ ప్రకారం ఎపామినోండాస్ నౌక దుబాయ్‌లోని జెబెల్ అలీ నుంచి గుజరాత్‌కు వెళ్తోంది.మరోవైపు బుధవారం ఉదయం హోర్ముజ్ జలసంధిలో మూడు కంటైనర్ నౌకలపై ఐఆర్‌జీసీ నౌకాదళం దాడి చేసింది. ఒమన్‌కు ఈశాన్యంగా సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఒక కంటైనర్ నౌకపై ఐఆర్‌జీసీ గన్‌బోట్ కాల్పులు జరిపినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ (యూకే ఎమ్‌టీఓ) తెలిపింది. గ్రీక్ కంపెనీకి చెందిన ఎపామినోండాస్ నౌకలోని బ్రిడ్జికి నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.కాగా, ఇరాన్‌కు పశ్చిమాన సుమారు ఎనిమిది నాటికల్ మైళ్ల దూరంలో యూఏఈకి చెందిన సంస్థ యాజమాన్యంలోని పనామా జెండా కలిగిన 'యూఫోరియా' నౌకపై కూడా ఐఆర్‌జీసీ నౌకాదళం దాడి చేసింది. నౌక సిబ్బంది సురక్షితంగా ఉన్నారని, నౌకకు ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది.

## కాశ్మీర్‌లో మళ్లీ పుంజుకున్న పర్యాటకం.. భారీ సెక్యూరిటీ మధ్య పహల్గాంలో తెరుచుకున్న కేంద్రాలు


**కాశ్మీర్ :** పహల్గాం దాడి తర్వాత కాశ్మీర్‌లో మళ్లీ పర్యాటకం ఊపందుకుంది. గత ఏడాది పహల్గాం దాడి తర్వాత ఈ ప్రాంతంలో పర్యాటకం నెమ్మదిగా దెబ్బతింది. కానీ, ఇప్పుడు మళ్లీ పర్యాటక రంగం దూసుకెళ్తోంది. కాశ్మీర్‌లోని పహల్గాం దాడి జరిగి నేటికి ఏడాది. గత ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. కాల్పులు జరిపి 26 మందిని హతమార్చార ు.దీంతో అప్పటినుంచి ఈ ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య క్రమేపీ తగ్గిపోయింది. దాడి అనంతరం మొత్తం 48 ప్రాంతాలను అధికారులు మూసేశారు. వాటిలో ఒక్కోటి నెమ్మదిగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆ 48 పర్యాటక కేంద్రాల్లో 39 తిరిగి తెరుచుకున్నాయి. ఘటన జరిగిన సమయంలో



అక్కడికి భద్రతా దళాలు 25 నిమిషాల తర్వాత చేరుకున్నాయి. అయితే, ఇప్పుడు ఈ మార్గం మొత్తం సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. పహల్గాం నుంచి అక్కడి ప్రధాన టూరిస్ట్ కేంద్రమైన బైసరన్‌కు ఐదు కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ప్రదేశంలో ఇప్పుడు భారీ భద్రత ఏర్పాటు చేశారు. సీఆర్పీఎఫ్ జవాన్లతోపాటు స్థానిక పోలీసులు ఇప్పుడు 24 గంటలపాటు కాపలా కాస్తున్నారు. మరోవైపు మారిన పరిస్థితుల నేపథ్యంలో పర్యాటకులు తరలివస్తున్నారు. కొన్ని ఆంక్షలున్నప్పటికీ ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు.స్థానిక వ్యాపారం కూడా పుంజుకుంది. హోటళ్లు, షాపులు మళ్లీ కళకళలాడుతు న్నాయి. టౌన్ ఎంట్రీ వద్ద టోల్ ఫీజులు కూడా భారీగా వసూలవుతున్నాయి. గత మార్చి నుంచి ఇక్కడి ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఇటీవలి కాలంలో ఇక్కడి టులిప్ గార్డెన్‌కు సందర్శకులు భారీగా పెరిగారు. ఈ సీజన్‌లో మొత్తం 1.8 మిలియన్ టులిప్ పూలు పూశాయి. వీటిని చూసేందుకు పర్యాటకులు తరలివచ్చారు. ఈ ఏడాది మార్చి 16 నుంచి గార్డెన్ మూసేసేవరకు
2,52,000 మంది సందర్శించారు.

# 2006 మాలేగావ్ పేలుళ్ల కేసు.. నలుగురు నిందితులకు విముక్తి

**ముంబై:** 2006లో మాలేగావ్‌లో జరిగిన పేలుళ్ల ఘటనతో లింకున్న కేసునలుగురు నిందితులకు బాంబే హైకోర్టు ఇవాళ విముక్తి కల్పించింది. ఆ కేసు నుంచి వాళ్లను డిశ్చార్జ్ చేసింది. ఆ నలుగురిపై స్పెషల్ కోర్టు నమోదు చేసిన అభియోగాలను హైకోర్టు కొట్టివేసింది. చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేకర్, జస్టిస్ శ్యామ్ చం దక్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చిం ది. రాజేంద్ర చౌదరీ, ధాన్ సింగ్, మనోహర్ రామ్ సింగ్ నర్వారియా, లోకేశ్ శర్మలు దాఖలు



చేసిన అప్పీళ్లను హైకోర్టు స్వీకరించింది. అయితే ఈ కేసులో కోర్టు ఆదేశాలకు చెందిన పూ ర్తి కాపీ ఇంకా అందాల్సి ఉన్నది. మాలేగావ్ పేలుళ్ల ఘటనలో నలుగురిపై ఐపీసీ, యూ ఏపీఏ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు.2006 సెప్టెంబర్ 8వ తేదీన నాసిక్ జిల్లాలోని మాలేగావ్ పట్టణంలో నాలుగు చోట్ల బాంబు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అయితే శుక్రవారం ప్రార్థనలు ముగిసిన సమయంలో.. హమి దియా మజీద్, బడా ఖబరస్తాన్ ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. ముషావరత్ చౌక్ వద్ద కూడా పేలుడు జరిగింది. ఆ పేలుళ్లలో మొత్తం 31 మంది మృతిచెందగా, మరో 312 మంది గాయపడ్డారు. మహారాష్ట్ర ఏటీఎస్ పోలీసులు ఈ కేసును విచారించారు. ఈ కేసుతో లింకున్న 9 మంది ముస్లింలను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ఎన్ఐఏ తన ఆధీనంలోకి తీసుకున్నది. బ్లాస్ట్ వెనుక అతివాద తీవ్రవాదులు ఉన్నట్లు ఎన్ఐఏ ఆరోపించింది. దానిలో భాగంగా నలుగుర్ని అరెస్టు చేశారు .స్పెషల్ కోర్టు తన ఆదేశాల్లో 9 మంది ముస్లింలను కేసు నుంచి రిలీజ్ చేసింది.

## జనావాసాల్లోకి వచ్చి నలుగురిని గాయపర్చిన చిరుత..


**మధ్యప్రదేశ్ :** ఓ చిరుత సమీప అటవీ ప్రాంతం నుంచి దారితప్పి జనావాసాల్లో ప్రవేశించింది. ఓ గ్రా మంలో చేరి ఎదురుపడిన వారినల్లా గాయ పర్చింది. మధ్యప్రదేశ్ ధార్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లా దేహరియా గ్రామంలోకి చిరుతపులి ప్రవేశి ంచింది. ఆ గ్రామంలో ఎదురుపడిన వారి పైనల్లా విచక్షణారహితంగా దాడి చేసింది. దాంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.చిరుత దాడిలో మొత్తం నలుగురు గాయపడ్డారు. వారిలో ఒక మహిళ ఉన్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని చిరుతను బంధించేందుకు చర్యలు చేపట్టారు. ఈ



క్రమంలో అది ఓ అటవీ అధికారిపై దాడి చేసింది. ఆ తర్వాత అక్కడి నుంచి తప్పిం చుకుంది. అయితే చిరుత ఇంకా గ్రామ పరి సరాల్లోనే ఉందని అధికారులు అనుమా నిస్తున్నారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరించారు.

## వ్యాపారి ఇంట్లోకి చొరబడి.. నగలు దోచుకున్న పోలీసులు, సస్పెండ్


**భోపాల్:** కొందరు పోలీసులు ఒక వ్యాపారి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించారు. ఆయనతో దరుసుగా ప్రవర్తించారు. ఈ సందర్భంగా బంగారు నగలు దొంగిలించారు. ఆ వ్యాపారి ఫిర్యాదుతో ఆ పోలీసులపై చర్యలు చేపట్టారు. వారిని సస్పెండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. వ్యాపారి గౌరవ్ జైన్, పదవీ విరమణ పొందిన ఏసీపీ రాకేష్ గుప్తా మధ్య ఆర్థిక వివాదం ఉన్నది. ఈ నేపథ్యంలో ఒక చెక్ బౌన్స్ కేసులో వారెంట్‌ను అమలు చేసేందుకు కొందరు పోలీసులు ప్రయత్నించారు.కాగా, ఏప్రిల్ 1న రాత్రి 11.40 గంటల సమయంలో ఆరుగురు పోలీసులు వ్యాపారి గౌరవ్ జైన్ ఇంటికి చేరుకున్నారు. డోర్ పగులగొట్టి బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించారు. ఇంటి యజమాని, ఆయన కుటుంబ సభ్యులతో దురుసుగా ప్రవర్తించారు. ఈ



సందర్భంగా సుమారు 20 తులాల బంగారు ఆభరణాలను ఆ పోలీసులు చోరీ చేశారు .మరోవైపు వ్యాపారి గౌరవ్ జైన్ దీనిపై ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేసి ఆ పోలీసులపై చర్యలు తీసుకున్నట్లు డిప్యూటీ పోలీస్ కమి షనర్ (జోన్ 2) కుమార్ ప్రతీక్ తెలి పారు. ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేసి నట్లు చెప్పారు.కాగా, ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై తెలిపారు.

# దేశంలో భానుడి విశ్వరూపం.. ప్రపంచంలోని 20 అత్యంత వేడి నగరాల్లో 19 మనవే..

**న్యూఢిల్లీ:** భారత్‌లో ఎండలు మండిపోతున్నాయి. దేశంలోని చాలా ప్రాంతాల్లో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం పంచవ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలకు భారత్ కేంద్రంగా మారింది. ఏప్రిల్ 21న ాూ×.ఱఅ విడుదల చేసిన డేటా ప్రకారం.. ప్రపంచంలోని 20 అత్యంత వేడి నగరాల జాబితాను పరిశీలిస్తే అందులో 19 నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. దేశంలోని ఉత్తర, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి.బీహార్‌లోని భాగల్‌పూర్, ఒడిశాలోని తాల్చేర్, పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నగరాల్లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. వీటితోపాటు బీహార్‌లోని బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్‌లతోపాటు పశ్చిమబెంగాల్, తూర్పు ఉత్తర పదేశ్‌లోని పలు ప్రాంతాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ జాబితాలో భారత్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం నేపాల్‌లోని లుంబిని కావడం గమనార్హం.మరోవైపు ఏప్రిల్ 22 నుంచి 24 వరకు దేశంలో వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సాధారణంగా గరిష్ఠ ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే దానిని వడగాల్పుగా పరిగణిస్తారు. వాతావరణ నిపుణుల ప్రకారం ఈ తీవ్రమైన వేడికి పలు




కారణాలు ఉన్నాయి. నిర్మలమైన ఆకాశం కారణంగా సూర్యరశ్మి నేరుగా భూమిని తాకడం, హిమాలయాల్లో మంచు కవచం తగ్గడం, వాయవ్య దిశ నుంచి పొడి గాలులు వీయడం వంటివి ప్రధాన కారణాలుగా చెబుతు న్నారు. సముద్రపు నీటి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూడా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు దోహదం చేస్తున్నాయని విశ్లేషిస్తున్నారు.

## రూ.3 వేల కోసం ఆ ఇద్దరి కక్కుర్తి.. 26 మంది ప్రాణాలు బలి..

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రవాదుల దాడి జరిగి నేటికి ఏడాది పూర్తయ్యింది. కానీ ఆ మారణహోమం మిగిలి్చన విషాదం మృతుల 26 కుటుంబాలను ఇంకా వెంటాడుతూనే ఉంది. తాజాగా ఆ ఘటనకు సంబంధించి మరో కోణం వెలుగులోకి వచ్చింది. నాటి దాడికి పాల్పడిన ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల స్థానికులైన ఇద్దరు ఆశ్రయం కల్పించినట్లు తెలుస్తోంది. ఉగ్ర వాదుల గురించి వారు పోలీసులకు చెప్పే అవ కాశం ఉన్నా చెప్పకుండా రహస్యంగా ఉం చారని వెల్లడైంది. చెప్పకుండా ఉండటం కోసం వారు ఉగ్రవాదుల నుంచి రూ.3 వేల లంచం తీసుకున్నట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది.

గత ఏడాది ఏప్రిల్ 22న ఉగ్రవాదుల దాడి జరిగింది. అంతకుముందు రోజు అంటే ఏప్రిల్ 21న రాత్రి 10.30 గంటల సమయంలో స్థానికులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ వద్ద ముగ్గురు ఉగ్రవాదులు ఆశ్రయం పొందారు. ఆ సమయంలో వారి వద్ద ఆయుధాలు కనిపించాయి. ఉర్దూ, పంజాబీ కలగలిసిన భాష మాట్లాడారు. లష్కరే తయిబా అగ్ర కమాండర్, ప్రధాన నిందితుడు సాజిత్ జాట్ అలియాస్ అలీభాయ్ గురించి వారు మాట్లాడుకున్నారు. తమ ప్రాంతంలో దాడి జరగడం ఖాయమని వారి మాటల్ని బట్టి అర్థమైనా.. ఆ ఇదందకె పోలీ సులను అప్రమత్తం చేయకుండా మౌనంగా ఉండిపోయారని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.ఐదు గంటలపాటు వారి వద్ద ఆశ్రయం పొందిన ఆ ముగ్గురు ఉగ్రవాదులు అక్కడే తినేసి వెళ్లిపోయారు. అందుకోసం రూ.3 వేలు ఇచ్చారు. తర్వాత ఏప్రిల్ 22న దాడి జరగడానికి కొన్ని గంటల ముందు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆ ఉగ్రవాదులు



బైసరన్ లోయలోని ఒక కంచె వెనకాల దాక్కొన్నారు. ఆ విషయాన్ని పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌లు గుర్తించారు. అప్పుడు కూడా పోలీసులకుగానీ, స్థానిక టూరిస్ట్ ఆపరే టర్ల కుగానీ వారు సమాచారం ఇవ్వలేదని వెల్లడైంది. ఆ ఇద్దరూ తమ గుర్రాలు ఎక్కడానికి పర్యాటకులు ఎవరైనా వస్తారా..? అని మా్ర తమే చూసుకున్నారు.మధ్యాహ్నం ఒంటిగ ంట న్నర సమయంలో కొందరు రాగానే వారిని పహల్గాంలోని బైసరన్‌లోయకు తీసుకెళ్లారు.

## కబడ్డీ ఆటలో పందెం కాసిన హోంమంత్రి.. కేసు నమోదుకు కోర్టు ఆదేశం

**బెంగళూరు:** ఒక రాష్ట్ర హోంమంత్రి చిక్కుల్లో పడ్డారు. కబడ్డీ టోర్నీ సందర్భంగా ఒక టీం గెలుపుపై సరదాగా పందెం కాశారు.ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించగా ఆ హోంమంత్రిపై కేసు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఈ సంఘటన జరిగింది. తుమకూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రీ యూనివర్సిటీ కళాశాలల కబడ్డీ టోర్నమెంట్‌లో ఆ రాష్ట్ర హోంమంత్రి జీ పరమేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయపుర జట్టు గెలుస్తుందని ఆయన అంచనా వేశారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ శుభా కల్యాణ్‌తో సరదాగా రూ.500 పందెం కాశారు.కాగా, కబడ్డీ మ్యాచ్‌లో విజయపుర జట్టుపై దక్షిణ కన్నడ



జట్టు గెలిచింది. హోంమంత్రి జీ పరమేశ్వర విజేత జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కబడ్డీ మ్యాచ్‌పై తాను సరదాగా రూ.500 పందెం కాసి ఓడిపోయినట్లు బహిరంగంగా వెల్లడించారు.మరోవైపు హెచ్.ఆర్. నాగ భూషణ్ అనే వ్యక్తి దీనిపై కోర్టులో ఫిర్యాదు చేశారు. సరదాగా ఆరోపించారు.

# ఐసీసీలో కీలక పదవికి వాసీమ్ ఖాన్ రాజీనామా.. పదవీకాలం ముగియకుండానే ఎందుకు..



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సీఈవో వాసిమ్ ఐసీసీ కీలక పదవి నుంచి వైదొలిగారు. ఐసీసీలో జనరల్ మేనేజర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. నాలుగేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తాజాగా ఆ పదవిని వీడారు. 2022లో జెఫ్ అల్లార్డైస్ నుంచి వాసీమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు 2019 నుంచి మూడేళ్లపాటు ఆయన పీసీబీ సీఈవోగా పనిచేశారు. అయితే ఇప్పుడు ఐసీసీ జనరల్ మేనేజర్ పదవి నుంచి వైదొలిగినా.. జూన్ నెలాఖరులో ఖాన్ మరో పదవీ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. గత రెండేళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. వివిధ కారణాలతో అత్యున్నత స్థాయిలో ఉండే వ్యక్తులు తమ పదవులను వీడుతున్నారు. అలార్డైస్‌తోపాటు యాంటీ కరప్షన్ యూనిట్‌కు చెందిన క్రిస్ టెట్లీ (ఈవెంట్స్ హెడ్), అలెక్స్ మార్షల్ తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానంలో గౌరవ్ సక్సేనా, ఆండ్రూ వచ్చి చేరారు. ఇప్పుడు వాసిమ్‌ఖాన్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. పాక్ క్రికెట్ బోర్డులో కీలక బాధ్యతలు చేపట్టిన వాసీమ్ ఇంగ్లండ్‌లో జన్మించడం గమనార్హం. అక్కడే తన క్రికెట్ కెరీర్‌ను మొదలుపెట్టాడు. వాసీం ఖాన్1995 నుంచి 2001 వరకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో, 1998 నుంచి 2002 వరకు లిస్ట్-ఎ మ్యాచ్‌ల్లో ఆడాడు. 1995లో వార్విక్‌షైర్ కౌంటీ టైటిల్ గెలుచుకున్న జట్టులో అతను సభ్యుడిగా ఉన్నారు. పాకిస్థాన్ మూలాలు ఉన్నప్పటికీ, అతను పాక్ జట్టు తరపున ఒక్క మ్యాచూ ఆడలేదు. కానీ పీసీబీకి సీఈవోగా పనిచేయడం గమనార్హం. ఐసీసీ జనరల్ మేనేజర్ గా గత నాలుగేళ్లుగా సేవలందిస్తున్న వాసిమ్ ఖాన్, తాజాగా తన పదవి నుంచి తప్పుకున్నారు.

# హార్దిక్ తో తగాదాల పై ఓపెన్ అయిన కృనాల్, అసలు కారణం..



కృనాల్- హార్దిక్ మధ్య విబేధాల పై కొంత కాలంగా చర్చ సాగుతోంది. గతంలో ఈ ఇద్దరు ముంబాయి ఇండియన్స్ కు ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు వేర్వేరు జట్లలో ఉన్నారు. ఇద్దరు తమ టీంల కు ప్రాతినిధ్యం వహిస్తూనే.. తమ మధ్య బంధం మాత్రం బలమైనదని ప్రతీ సందర్భంలో నిరూపించుకున్నారు. అయితే, కొద్ది రోజులుగా వారిద్దరి మధ్య గొడవలు ఉన్నట్లుగా ప్రచారం సాగు తోంది. ఆర్సీబీ - ముంబాయి మ్యాచ్‌లో హార్దిక్ అవుట్ సమయంలో కృనాల్ తీరు సైతం అదే విధంగా ఉంది. ఇప్పుడు అసలు ఈ ఇద్దరి గ్యాప్ పై కృనాల్ స్పష్టత ఇచ్చారు. కృనాల్ పాండ్యా - హార్దిక్ పాండ్యా. ఈ ఇద్దరు ప్రస్తుత ఐపీఎల్ లో వేర్వేరు టీంలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతం లోనూ ఇదే రకంగా ఉన్నా.. గ్రౌండ్ లో మాత్రం ఇద్దరూ చాలా సన్నిహితంగా ఉండేవారు. అయితే.. తాజాగా ముంబాయిలో బెంగళూరు వర్సస్ ముంబాయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఈ ఇద్దరి తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చగా మారింది. మ్యాచ్ జరుగుతు త సేపు ఇద్దరు సోదరులు ఒకరినొకరు కనీసం కళ్లలోకి కూడా చూసుకోలేదు. హార్దిక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆర్సీబీ తరపున ఫీల్డింగ్ చేస్తున్న కృనాల్ చాలా దూరం మెయింటైన్ చేశారు. వీరిద్దరి మధ్య గతంలో ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు ఇసుమంతైనా కనిపించలేదు. కాగా, హార్దిక్ పాండ్యా అవుట్ అయినప్పుడు కృనాల్ చాలా దూకుడుగా సంబరాలు చేసుకున్నారు. గాలిలోకి ఎగురుతూ, ఆవేశంగా అరుస్తూ ఆయన చేసిన హంగామా పైన సోషల్ మీడియాలో నెటిజెన్లు స్పందిస్తున్నారు. తేల్చి చెప్పిన కృనాల్ ప్రత్యర్థి జట్టులో కీలక ఆటగాడు అవుట్ అయితే సంబర పడటం సాధారణమే అయినా... ఇక్కడ, కృనాల్ ప్రవర్తన అతిగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో వెలుగు లోకి వచ్చిన విభేదాలే ఇప్పటికీ వీరిద్దరి మధ్య గ్యాప్ కు కారణమనే విశ్లేషణలు మొదలు అయ్యాయి. దీని పైన కృనాల్ ఒక ఇంటర్వ్యూలో స్పష్టత ఇచ్చారు. 'మీ ఇద్దరి మధ్య అంతా బాగానే ఉందా? లేదా ఏమైనా గొడవలు జరుగ ుతున్నాయా.. అనే ప్రశ్నకు కృనాల్ ఒక్కసారిగా నవ్వేశాడు. "అంతా బాగానే ఉంది" అని కృనాల్ నవ్వుతూ బదులిచ్చాడు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసాడు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం పాండ్యా బ్రదర్స్ మధ్య విభేదాలు.. అందుకు కారణాల పైన పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పుడు కృనాల్ స్పష్టత ఇవ్వటంతో ఇక ఈ చర్చ ఆగుతుందా లేదా అనేది చూడాలి.

# మారనున్న ఆటోడెబిట్ రూల్స్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. కొత్త రూల్స్ ఇవే



ఆటోడెబిట్ విషయంలో ఇకపై కొత్త రూల్స్ అమలుకానున్నాయి. 'డిజిటల్ పేమెంట్స్, ఈమ్యాండేట్ ఫ్రేమ్‌వర్క్, 2026'లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొత్త రూల్స్‌ను అమలుచేయబోతుంది. ఈ రూల్స్ కోట్లాది మంది భారతీయ వినియోగదారులకు మేలు చేస్తాయని ఆర్బీఐ భావిస్తోంది. ఈఎంఐలు, సబ్‌స్క్రిప్షన్స్, బిల్స్ వంటి వాటి విషయంలో నెలనెలా డెబిట్ అయ్యే నగదు విషయంలో కొత్త నిబంధనలు వర్తిస్తాయి. త్వరలో అమలు కాబోయే కొత్త రూల్స్ ఇవి. ఇకపై ప్రతి బ్యాంకు లేదా సంస్థ ఆటో డెబిట్‌కు కనీసం 24 గంటల ముందు అలర్ట్ ఇవ్వాలి. అందులోనూ కంపెనీ పేరు, అమౌంట్ వివరాలు, తేదీ, ఇతర కీలక సమాచారం తప్పనిసరిగా ఉండాలి. దీని వల్ల వినియోగదారులు అనవసరమైన ఆటో డెబిట్స్‌ను అడ్డుకునే వీలుంటుంది. రూ. 15,000 లేదా ఆలోపు ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ అవసరం లేదు. అలాగే, ఇన్సురెన్స్ ప్రీమియమ్స్, మ్యూచువల్ ఫండ్స్, క్రెడిట్ కార్డ్ బిల్స్ వంటి వాటికి ఈ పరిమితి రూ. 1 లక్ష. ఇకపై యూజర్లు తమ పేమెంట్లను నచ్చినప్పుడు మార్చుకోవడం, రద్దు చేసుకోవడం చేయొచ్చు. ఈ విషయంలో వినియోగదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కొత్త డెబిట్ లేదా క్రెడిట్ కార్డు మార్చుకున్న తర్వాత వాటికి తిరిగి ఆటో పేమెంట్స్ సెటప్ చేసుకోవాల్సిన అవసరం లేదు. గతంలో పాత కార్డుకు లింకై ఉన్న పేమెంట్స్.. ఆటోమేటిగ్గా కొత్తవాటికి బదిలీ అవుతాయి. క్రెడిట్, డెబిట్ కార్డులు, యూపీఐ ఉపయోగించి చేసే ఓటీటీ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, ఎలక్ట్రిసిటీ బిల్లులు, వాటర్ బిల్లులు, ఈఎంఐలు, ఇతర చెల్లింపులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. అయితే, ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డుల వంటి వాటికి ఈ నిబంధనలు వర్తించవు.

# కెప్టెన్ మార్పు లేదా ? కమ్మిన్స్ ఎంట్రీ వేళ బిగ్ ట్విస్ట్..!



గాయం కారణంగా ఈసారి ఐపీఎల్ సీజన్ ఆరంభ మ్యాచ్ లకు దూరమైన సన్ రైజర్స్ హైద రాబాద్ టీమ్ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తాజాగా తిరిగి జట్టుతో చేరాడు. మరో వైపు సన్ రైజర్స్ హైద రాబాద్ జట్టు ఆరంభంతో పోలిస్తే ఇషాన్ కిషన్ నాయకత్వంలో గాడిన పడింది. అలాగే ఈ నెల 25న రాజస్తాన్ రాయల్స్ తో జరిగే కీలక మ్యాచ్ లో ప్యాట్ కమ్మిన్స్ ఆడబోతున్నాడు. దీంతో కమ్మిన్స్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకుంటాడా లేక ఇషాన్ కిషనే కొనసాగుతాడా అన్న సస్పెన్స్ నెలకొంది. గతంలో ఫైనల్ చేరడంలో ప్యాట్ కమ్మిన్స్ కీలక పాత్ర పోషించాడు. కానీ ఈ సీజన్‌లో అతని గైర్హాజరీతో జట్టులో మార్పులు తప్పలేదు. ముఖ్యంగా ప్యాట్ కమ్మిన్స్ దూరం కావడంతో సన్ రైజర్స్ జట్టు స్వరూపాన్ని మార్చడానికి ఒక కొత్త నాయకుడు అవసరమయ్యాడు. ఆ బాధ్యత ఇషాన్ కిషన్‌పై పడింది. అతను కమిన్స్ లేని సమయంలో జట్టుకు నాయకత్వం వహించాడు. మొదట్లో తాత్కాలిక ఏర్పాటుగా ఇది కనిపించినా.. తక్కువ సమయంలోనే కిషన్ బలమైన కెప్టెన్ గా ఎదిగాడు. కిషన్ గందరగోళ ఆరంభం ఎదుర్కొన్న సన్ రైజర్స్ ను ముందుకు నడిపించి, స్థిరమైన, విజయవంతమైన జట్టుగా మార్చాడు. కానీ గాయం నుంచి కోలుకుని కమిన్స్ ఇప్పుడు జట్టులోకి తిరిగి రావడంతో, గతంలో నిరూపించుకున్న ప్యాట్ కమ్మిన్స్ వైపు మొగ్గాలా లేక తమ జట్టుకు ఊపునిచ్చిన యువ కెప్టెన్ ఇషాన్ కిషన్ కు మద్దతు ఇవ్వాలా అన్న దానిపై ఎస్ఆర్హెచ్ సస్పెన్స్ లో పడింది. ఈ నేపథ్యంలో కిషన్ నాయకత్వంలోనే జట్టును కొనసాగించాలని మాజీ ఆఫ్-స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు. పాట్ కమిన్స్ తిరిగి వచ్చినా కూడా ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా కొనసాగాలన్నాడు. ఇది చర్చనీయాంశమే, కానీ జట్టు ఒక యువ నాయకుడికి మద్దతు ఇస్తే, అతనితోనే ఉండాలన్నాడు. 2024లో ఎస్ఆర్‌హెచ్‌ను ఫైనల్‌కు నడిపించడంలో కమిన్స్ ప్రభావాన్ని భజ్జీ అంగీకరించినప్పటికీ, కిషన్ నాయకత్వంలో ప్రస్తుత జట్టు కుదురుకున్నట్లు కనిపిస్తోందన్నాడు. బౌలర్లు, ఇతర ఆటగాళ్లు అతనితో మంచి సమన్వయం ఏర్పంచుకున్నారని తెలిపాడు. ఇషాన్‌ను కెప్టెన్‌గా ఉంచడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రయోజనం చేకూరుస్తుందన్నాడు. భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంకర్ కూడా ఫిట్‌నెస్ కుదురుగా లేని ప్యాట్ కమ్మిన్స్ కంటే కిషన్ ను కొనసాగిస్తేనే మంచిదని సూచిస్తున్నాడు. దీంతో ప్రస్తుతానికి కిషన్ వైపే సన్ రైజర్స్ మొగ్గే అవకాశాలు లేకపోలేదు.

# ఇరాన్-అమెరికా చర్చలపై సందిగ్ధం.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు




భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. శాంతి చర్చల అంశం ఇంకా కొలిక్కి రాకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికితోడు గరిష్ఠ స్థాయిలో క్రూడాయిల్ ధరలు కొనసాగుతుండటం, ఇటీవల లాభాల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటివి కూడా ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేసింది. దాంతో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24, 400 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 79,019.34 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల బాటలోనే పయనించింది. ఇంట్రాడేలో 78,442.30 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 756.84 పాయింట్ల నష్టంతో 78,516.49 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 198.50 పాయింట్ల నష్టంతో 24,378.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 37 పైసలు క్షీణించి 93.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 10 శాతం మేర నష్టపోయింది. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్, టెక్ మహీంద్రా స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, ఎటర్నల్, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 99 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,754 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఆ కటౌట్ చూడ్రా బై- బౌలర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతాయ్




సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ మెరుపులు మెరిపించాడు. అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న అద్భుతమైన ఇన్నింగ్ ఆడాడు. 47 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్ పలు రికార్డులను తిరగరాసింది. 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్సర్లతో 135 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, తాను ఎంత గొప్ప బ్యాటరో నిరూపించాడు. ఈ క్రమంలో టీ20ల్లో 350 సిక్సర్లను కూడా పూర్తి చేసుకున్నాడు. ఫాస్టెస్ట్ సిక్సర్స్ ఇవి. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లకు 242 పరుగుల భారీ స్కోర్ చేసింది. అభిషేక్ శర్మ-135 (నాటౌట్), ట్రావిస్ హెడ్-37, ఇషాన్ కిషన్- 25, హెన్రీచ్ క్లాసెన్- 37 (నాటౌట్) దూకుడుగా ఆడారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే ఒక వికెట్ తీశాడు. ఇషాన్ రనౌట్ అయ్యాడు. ఢిల్లీ కేపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులే చేసింది. నితీష్ రాణా- 57 తో రాణించాడు. కేఎల్ రాహుల్- 37, సమీర్ రిజ్వీ- 41 పర్వాలేదనిపించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఎషాన్ మలింగా నాలుగు వికెట్లతో బ్యాటింగ్ ఆర్డర్ వెన్ను విరిచాడు. హర్ష్ దూబె మూడు వికెట్లతో సత్తా చాటాడు. దిల్షాన్ మదుషంక, సకీబ్ హుస్సేన్ తలో వికెట్ తీశారు. ఈ శతకంతో అభిషేక్ శర్మ తన టీ20 కెరీర్‌లో తొమ్మిది సెంచరీలను పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనతతో విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు. భారత బ్యాటర్లల్లో అత్యధిక టీ20 శతకాలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఇప్పుడు వీరిద్దరూ ఉన్నారు. అభిషేక్ 184 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని చేరుకోవడం విశేషం. రోహిత్ శర్మ ఎనిమిది సెంచరీలు చేయడానికి 454 ఇన్నింగ్స్‌లు తీసుకోగా, అభిషేక్ అత్యంత వేగంగా ఈ ఘనతను సాధించాడు. అభిషేక్ శర్మ రికార్డుస్థాయి స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడీ మ్యాచ్ తో. అతని సగటు స్ట్రైక్ రేట్ 174.62. ఇతర ఆటగాళ్లతో పోలిస్తే, ఇషాన్ కిషన్- 143, విరాట్ కోహ్లీ- 135, సంజు శాంసన్- 139, కేఎల్ రాహుల్- 137 స్ట్రైక్ రేట్ కంటే అభిషేక్ చాలా దూకుడైన ఆటగాడని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అద్భుత ఇన్నింగ్స్ ఫలితంగా అభిషేక్ శర్మ ఈ సీజన్ లో 300 పరుగులు పూర్తి చేసిన మొదటి ఆటగాడిగా అవతరించాడు. దీంతో ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో రెండో శతకం. తొలి సెంచరీ గత సీజన్ లో అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో భారీ స్కోర్లు చేసిన బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ ఇప్పుడు చేరాడు. అతని కంటే ముందు క్రిస్ గేల్ (175ి), బ్రెండన్ మెక్‌కలమ్ (158ి) మాత్రమే ఉన్నారు. తన మూడో ఫాస్టెస్ట్ సెంచరీ కూడా అభిషేక్ శర్మ పేరు మీదే ఉంది. గత సీజన్ లో 141 పరుగులు చేశాడు. క్వింటన్ డికాక్ (140ి) తర్వాత మళ్లీ ఆ స్థాయి ఇన్నింగ్ ఇదే అతనికి.

# వివాదంలో రబాడ.. సిగరెట్ తాగుతూ కెమెరాకు చిక్కిన పేసర్..



ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న కగిసో రబాడ సిగరెట్ తాగుతూ కెమెరా కంట పడ్డాడు. జట్టు సిబ్బందితో కలిసి హోటల్ ప్రాంగణంలో సిగరెట్ తాగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐపీఎల్ నిబంధనల ప్రకారం స్మోకింగ్‌పై స్పష్టమైన నిషేధం లేనప్పటికీ, ఒక అంతర్జాతీయ అథ్లెట్ బహిరంగంగా ఇలా ప్రవర్తించడం క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా రబాడకు గతంలో డోపింగ్ ఉల్లంఘనల నేపథ్యం ఉండటంతో, ఆయన వాడింది కేవలం సిగరెట్ మాత్రమేనా లేక మరేదైనా నిషేధిత పదార్థమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుజరాత్ టైటాన్స్ పేసర్, దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రాబాడ.. సిగరెట్ తాగుతూ కెమెరా కంటికి చిక్కాడు. ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న ఈ ప్రొటీస్ పేసర్.. జట్టు సిబ్బందితో కలిసి ఒక హోటల్ ప్రాంగణంలో సిగరెట్ తాగుతూ కనిపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హోటల్‌లోని బాల్కనీ నుంచి ఓ వ్యక్తి ఈ దృశ్యాలను రికార్డు చేశాడు. కాగా ఐపీఎల్ కాంట్రాక్ట్‌లో స్మోకింగ్‌పై స్పష్టమైన నిషేధం లేదు. అంటే సిగరెట్ తాగడం నిబంధనలకు వ్యతిరేకం కాదు. అయితే ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రొఫెషనల్ ప్రవర్తన దృష్ట్యా రబాడ చేష్టలు విమర్శలు దారితీస్తోంది. ఒక ప్రముఖ అంతర్జాతీయ అథ్లెట్ అయిన రబాడ.. ఇలా బహిరంగ ప్రదేశాల్లో స్మోక్ చేయడంపై విమర్శలు వస్తున్నాయి. కాగా రబాడాకు గతంలో డోపింగ్ ఉల్లంఘన నేపథ్యం ఉన్నందున ఈ ఘటనను బీసీసీఐ యాంటీ-డోపింగ్ విభాగం ఈ విషయంపై దర్యాప్తు చేసే అవకాశం ఉంది. అతడు వాడింది కేవలం సిగరెట్ మాత్రమేనా? లేక మరేదైనా నిషేధిత పదార్థమా? అన్నది నిర్ధారించాల్సి ఉంటుంది. గతంలో సౌతాఫ్రికా టీ20 లీగ్ సందర్భంగా డోపింగ్ పరీక్షల్లో రబాడ విఫలమయ్యాడు. దీంతో అతడు ఏప్రిల్ 1 నుంచి మే 1, 2025 వరకు జట్టుకు దూరమయ్యాడు. ఫలితంగా ఐపీఎల్ సీజన్‌లోని చాలా మ్యాచ్‌లకు అందుబాటులో లేకుండా పోయాడు. ఆ తర్వాత సుదీర్ఘ నిషేధాన్ని తప్పించుకుని.. మళ్లీ మైదానంలో అడుగుపెట్టాడు. కాగా రబాడ చర్యలను కొందరు సమర్థిస్తున్నారు. సిగరెట్ తాగడం అనేది పెద్ద నేరమేమీ కాదని పేర్కొంటున్నారు. మరికొందరు మాత్రం రోల్‌మోడల్‌గా ఉండాల్సిన క్రీడాకారులు.. మైదానంలో, మైదానం వెలుపలా హుందాగా ఉండాలని సూచిస్తున్నారు. ఇక ఐపీఎల్ 2026లో రబాడ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్ ఆడిన 6 మ్యాచ్‌లలో ఉంది.

# బౌన్సర్ హెల్మెట్‌కు తగిలి కిందపడ్డ బ్యాటర్.. పిచ్ ప్రమాదకరంగా ఉందంటూ మ్యాచ్ రద్దు..



వెస్టిండీస్ బౌలర్ వేసిన ఓ బౌన్సర్ హెల్మెట్‌కు తగలడంతో.. బ్యాటర్ కిందపడిపోయాడు. దీంతో ఏకంగా ఆ మ్యాచ్‌నే రద్దు చేశారు. ఈ ఘటన వెస్టిండీస్ దేశవాళీ చాంపియన్‌షిప్ క్రికెట్‌లో జరిగింది. సర్ వివయన్ రిచర్డ్స్ మైదానంలో ట్రినిడాడ్ అండ్ టొబాగో బౌలర్ జేడన్ సీల్స్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి లీవార్డ్ ఐలాండ్స్ బ్యాటర్ జెరిమియా లూయిస్ హెల్మెట్‌కు తగిలింది. బంతి గట్టిగా తగలడంతో బ్యాటర్ కిందపడిపోయాడు. తలకు ఉన్న హెల్మెట్‌ను అతను తీసేశాడు. ఆ తర్వాత కాసేపటికి లేచిన బ్యాటర్ లూయిస్ కోపంలో హెల్మెట్‌ను తన్నాడు. పిచ్ నుంచి వెళ్లిపోయాడు. అయితే పిచ్ ప్రమాదకరంగా ఉందని అధికారులు మ్యాచ్‌ను అకస్మాత్తుగా నిలిపేశారు. అప్పటికే ట్రినిడాడ్ బౌలర్ జేడన్ సీల్స్ తన ఖాతాలో ఏడు వికెట్లు వేసుకున్నాడు. నిప్పులు చెరుగుతున్న సీల్స్ బౌలింగ్ ధాటికి బ్యాటర్ లూయిస్ నిలవలేకపోయాడు. ఆ సమయంలో లీవార్డ్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. బ్యాటర్ లూయిస్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాంకషన్ చెకింగ్ చేశారు. అతను నిలకడగా ఉన్నట్లు తేల్చారు.

పిచ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు వెస్టిండీస్ బోర్డు ప్రకటన చేసింది. వెస్టిండీస్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు.

# భారీ టార్గెట్ ముందు బోల్తా కొట్టిన ఢిల్లీ.. సన్‌రైజర్స్ హ్యాట్రిక్ విక్టరీ



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది. హోం గ్రౌండ్ ఉప్పల్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి పాయింట్ల పట్టికలో దూసుకు పోయింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 135 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారీ టార్గెట్ ఛేజింగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 195/9 పరుగులకే పరిమితమైంది. దాంతో సన్‌రైజర్స్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫామ్‌లోకి వచ్చింది. వరుసగా మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి, పాయింట్ల పట్టికలో దూసుకెళ్లింది. హోం గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి హ్యాట్రిక్ విక్టరీతో విజయోత్సాహంలో మునిగిపోయింది. భారీ స్కోర్ ఛేజింగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు. 47 పరుగుల మార్జిన్‌తో గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఆరెంజ్ ఆర్మీ ఓపెనర్ అభిషేక్ శర్మ తన మార్క్ బ్యాటింగ్‌తో మరోసారి విరుచుకుపడ్డాడు. 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ 135 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆఖర్లో క్లాసెన్ అదరగొట్టడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 242/2 స్కోర్ చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆరంభంలోనే ఓపెనర్ పాతూమ్ నిస్సాంక వికెట్ కోల్పోయింది. 21 పరుగులకే తొలి వికెట్ కోల్పోయినా ఫస్ట్ డౌన్‌లో వచ్చిన నితీష్ రాణా సన్‌రైజర్స్ బౌలర్లను చెడుగుడు ఆడుకున్నాడు. ఒకానొక దశలో డేంజరస్‌గా కనిపించిన ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఈషాన్ మలింగ దెబ్బ కొట్టాడు. ఢిల్లీ స్కోర్ 107 పరుగుల వద్ద కేఎల్ రాహుల్‌ను షాకీబ్ హుస్సేన్ అవుట్ చేయగా.. ఆ తర్వాత ఓవర్‌లోనే నితీష్ రాణా, డేవిడ్ మిల్లర్లను ఇషాన్ మలింగ వెంటవెంటనే అవుట్ చేశాడు. దాంతో 107 పరుగులకే ఢిల్లీ నాలుగు వికెట్లు కోల్పోయింది. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు ఢిల్లీ బ్యాటర్లు బౌండరీలు బాదుతూనే ఉన్నారు.

# బెల్జియం నుంచి చెన్నైకి అజిత్.. రేపు ఓటు వేయనున్న 'తల'!



తమిళనాడు శాసనసభ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధమైంది. రేపు (ఏప్రిల్ 23) జరగనున్న ఈ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నేడు చెన్నై చేరుకున్నారు. అంతర్జాతీయ కార్ రేసింగ్ ఈవెంట్ కోసం గత కొన్ని రోజులుగా బెల్జియంలో ఉన్న ఆయన, ఓటు వేయడానికి ప్రత్యేకంగా విమానంలో చెన్నైకి వచ్చారు. ఇటీవల బెల్జియంలోని ప్రసిద్ధ సర్క్యూట్ డి స్పా-ఫ్రాంకోర్‌చాంప్స్ వేదికగా జరిగిన '24ఎ సిరీస్' అంతర్జాతీయ కార్ రేసింగ్ పోటీలో అజిత్ తన టీమ్‌తో కలిసి అద్భుత ప్రదర్శన చేశారు. ఈ పోటీలో ఆయన బృందం రెండో స్థానాన్ని (గ్రా2) కైవసం చేసుకుని పోడియంపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది.ఇక రేసింగ్ ట్రాక్‌పై సత్తా చాటిన అజిత్, ఈరోజు చెన్నై విమానాశ్రయంలో సందడి చేశాడు. ఆయనను చూసిన అభిమానులు పెద్ద ఎత్తున తల తల అంటూ నినాదాలు చేస్తూ విమానాశ్రయం వద్ద సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. రేపు ఉదయం చెన్నైలోని తిరువాన్మియూర్‌లో ఉన్న పోలింగ్ వినియోగించుకోబోతున్నాడు.

# జబర్దస్త్‌కు మళ్లీ జోష్.. నాగబాబు రీఎంట్రీతో రేటింగ్స్ రైజ్ అవుతాయా



ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ గత కొంతకాలంగా రేటింగ్స్ విషయంలో వెనుకబడిన సంగతి తెలిసిందే. ఒకప్పుడు టాప్ రేటింగ్‌తో దూసుకెళ్లిన ఈ షో, మధ్యలో తన పాత జోష్ కోల్పోయినట్టుగా కనిపించింది. అయితే ఇప్పుడు మళ్లీ పునర్వైభవం తీసుకొచ్చేందుకు టీం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ప్రముఖ నటుడు, నిర్మాత నాగబాబు ను మళ్లీ జడ్జ్‌గా తీసుకురావడం ఆసక్తికరంగా మారింది. నాగబాబు రీఎంట్రీతో షోలో కొత్త ఎనర్జీ కనిపిస్తోంది. గతంలో షో నిర్వాహకులపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఆయన, ఇప్పుడు వాటన్నింటినీ పక్కన పెట్టి మళ్లీ జడ్జ్ కుర్చీలో కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా యాంకర్ రష్మి మాట్లాడుతూ, "ఈ కుర్చీ ఎప్పటికీ మీదే" అంటూ నాగబాబుపై ప్రశంసలు కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇక నాగబాబు కూడా తనదైన శైలిలో స్పందిస్తూ, తాను షోలో లేకపోయినా ఎప్పుడూ దీనిగురించే ఆలోచించేవాడినని, ఎవరైనా తప్పు చేస్తే సెట్‌కి వచ్చి మందలించాలని అనిపిం చేదని అన్నారు. ఈ మాటలు ఆయనకు ఈ షోపై ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తున్నాయి. షోలో ప్రస్తుతం కొత్త కమెడియన్స్ ఎక్కువగా కనిపిస్తుండగా, ఈ విషయాన్ని స్కిట్‌లలో కూడా వినోదాత్మకంగా ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో పాత యాంకర్‌పై సెటైర్లు వేస్తూ వినోదాన్ని పెంచుతున్నారు. ఇక రోజా లేకుండా షో కొనసాగుతుండగా, ఆమె అనుచరుడిగా పేరున్న రాకెట్ రాఘవ (రాకేష్) భవిష్యత్తు ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తిగా మారింది. మరోవైపు, పాత కమెడియన్స్ రీఎంట్రీపై కూడా ఊహాగానాలు జోరందుకున్నాయి.ముఖ్యంగా చమ్మక్ చంద్ర తిరిగి వస్తాడా? అన్న ప్రశ్న ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా మారింది. నాగబాబు తన పాత టీమ్‌ను మళ్లీ తీసుకొస్తాడేమోనన్న ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల ప్రసారమైన ఎపిసోడ్‌లో బుల్లెట్ భాస్కర్ వేసిన పొలిటికల్ సెటైర్లు కూడా హాట్ టాపిక్‌గా మారాయి. "నేను ఏమైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయ్యానా?" అంటూ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భవిష్యత్తులో ఇలాంటి సెటైర్లు మరింత పెరిగే అవకాశముంది. నాగబాబు రీఎంట్రీతో జబర్దస్త్ షోలో మళ్లీ పాత ఉత్సాహం కనిపిస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో అల్లు అర్జున్ లగ్జరీ మేన్షన్.. రూ.80 కోట్లతో చిరంజీవి ఇంటి పక్కన నిర్మిస్తున్న బన్నీ..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ. 80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.

సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు. బన్నీ లైఫ్ స్టైల్, రేంజ్ ఏ స్థాయికి వెళ్లిందో ఈ ప్రాజెక్ట్ స్పష్టంగా చూపించనుందట. ఇక బన్నీ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో రాకా అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి.

# పెళ్లి పీటలెక్కనున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. మెగాస్టార్‌కు ఆహ్వానం



టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్నారు. గత కొంతకాలంగా ఆయన వివాహం గురించి ఫిలిం నగర్‌లో వినిపిస్తున్న వార్తలకు బలం చేకూరుస్తూ, తాజాగా పెళ్లి సందడి అధికారికంగా మొదలైంది. తన జీవితంలో ప్రారంభం కాబోతున్న ఈ కొత్త అధ్యాయం కోసం సాయి శ్రీనివాస్ స్వయంగా రంగంలోకి దిగి సినీ పెద్దలను ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా, ఆయన తన తండ్రి ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి మెగాస్టార్ చిరంజీవి నివాసానికి వెళ్లారు. అక్కడ చిరంజీవికి పెళ్లి పత్రికను అందజేసి, వేడుకకు తప్పకుండా రావాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగాస్టార్ సాయి శ్రీనివాస్‌ను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశా రు. చిరంజీవి నివాసంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

# సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి మూవీ షురూ.. ముంబైలో ఘనంగా ప్రారంభమైన




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ముంబైలో ఘనంగా ప్రారం భమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.


# మెగాస్టార్‌కు పొరుగునే బన్నీ 'బ్లెసింగ్'.. రూ. 100 కోట్లతో ఐకాన్ స్టార్ కలల సౌధం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జూబ్లీహిల్స్‌లో సుమారు రూ. 100 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తన కలల సౌధం 'బ్లెసింగ్' గృహప్రవేశానికి సిద్ధమవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలో 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఈ విలాసవంతమైన మేన్షన్ రూపుద్దుకుంటోంది. ఇక బన్నీ ముంబైకి షిఫ్ట్ అవుతున్నారన్న వార్తలపై అల్లు అరవింద్ స్పందిస్తూ.. అది కేవలం 'రాకా' సినిమా షూటింగ్ కోసం తీసుకున్న తాత్కాలిక నిర్ణయమేనని, శాశ్వతంగా ముంబై వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చారు.టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిని దాటి గ్లోబల్ రేంజ్‌కు చేరుకుంది. 'పుష్ప' చిత్రంతో జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు పొందిన బన్నీ, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలోనూ ఒక భారీ మైలురాయిని చేరుకుంటున్నారు. తన కలల సౌధాన్ని జూబ్లీహిల్స్‌లో



అత్యంత విలాసవంతంగా తీర్చిదిద్దు కుంటున్నారు. ఈ కొత్త మేన్షన్ మెగాస్టార్ చిరంజీవి నివాసానికి అతి సమీపంలోనే రూ పుదిద్దుకోవడం విశేషం.'బ్లెసింగ్': రూ. 100 కోట్ల లగ్జరీ మేన్షన్అల్లు అర్జున్ తన కొత్త ఇంటికి "బ్లెసింగ్" అని పేరు పెట్టుకున్నారు. ఈ ఇంటి నిర్మాణం 2019 అక్టోబర్‌లో భూమి పూజతో ప్రారం భమైంది. ఆ సమయంలో బన్నీ తన భార్య స్నేహారెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి పూజ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. సువ వారు 4 వేల చదరపు గజాల సువిశాల విస్తీర్ణంలో ఈ మేన్షన్ నిర్మితమవుతోంది. అత్యాధునిక హంగులు, గ్లోబల్ డిజైన్‌తో నిర్మిస్తున్న ఈ ఇంటి కోసం అల్లు అర్జున్ సుమారు రూ. 100 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ప్రముఖ ఆర్కిటెక్ట్ అమీర్ శర్మ పర్యవేక్షణలో ఈ ఇల్లు రూపుదిద్దుకుంటోంది. వైట్ కలర్ థీమ్‌తో మినిమలిస్ట్ లుక్‌లో ఉండే ఈ ఇంట్లో స్విమ్మింగ్ పూల్, లైబ్రరీ, అత్యాధునిక ఆఫీస్ స్పేస్ మరియు పిల్లల కోసం ప్రత్యేకమైన ప్లే ఏరియా వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ ఏడాది చివరి నాటికి బన్నీ తన ఫ్యామిలీతో కలిసి ఈ కొత్త రాజ భవనంలోకి అడుగుపెట్టాలని ప్లాన్ చేస్తున్నారు.ముంబై షిఫ్టింగ్ వార్తలపై క్లారిటీగత కొద్ది రోజులుగా అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి ముంబైకి శాశ్వతంగా మకాం మారుస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనిపై బన్నీ తండ్రి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తాజాగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బన్నీ ముంబైకి మకాం మార్చడం లేదని, ఇది కేవలం సినిమా అవసరాల కోసమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అర్జున్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో 'రాకా' అనే భారీ సోషియో-ఫాంటసీ చిత్రంలో నటిస్తున్నారు. దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ మెజారిటీ భాగం ముంబైలో జరగనుంది. అంతేకాకుండా లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. ఈ సినిమాల షూటింగ్ షెడ్యూల్స్ సుదీర్ఘంగా ఉండటం వల్ల, ప్రయాణ సమయాన్ని ఆదా చేసేం దుకు జుహూలో ఒక సముద్రపు ఫేసింగ్ ఉన్న లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను బన్నీ నెలకు రూ. 16 లక్షల అద్దెకు తీసుకున్నారు. ఇది కేవలం తాత్కాలికం చిరునామా కానుంది.

# రామ్ చరణ్ 'పెద్ది'లో శ్రుతి హాసన్ మాస్ జాతర.. రెహమాన్ ట్యూన్‌కి అదిరిపోయే స్టెప్పులు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ కోసం శ్రుతి హాసన్ ఎంపికయ్యారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ఈ స్పెషల్ సాంగ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. గతంలో 'ఎవడు' సినిమాలో సందడి చేసిన చరణ్-శ్రుతి జోడి, మరోసారి ఈ మాస్ సాంగ్‌తో వెండితెరపై మ్యాజిక్ చేయబోతున్నారు. మృణాల్ ఠాకూర్, సమంత వంటి పేర్లు వినిపించినా, చివరకు గ్లామర్, డ్యాన్స్ పర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ మేకర్స్ శ్రుతిని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా , గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'పహిల్వాన్ గ్లింప్స్', 'చికిరి చికిరి', 'రేయ్ రేయ్ రా' వంటి సాంగ్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ అప్‌డేట్ ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ చిత్రంలో ఉండబోయే హై-వోల్టేజ్ స్పెషల్ సాంగ్ కోసం మేకర్స్ టాలీవుడ్ గ్లామర్ డాల్ శ్రుతి హాసన్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం.ఈ స్పెషల్ సాంగ్ కోసం చిత్ర యూనిట్ చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఈ పాటలో చరణ్‌తో ఆడిపాడే బ్యూటీ ఎవరనే విషయంలో సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపించాయి. మృణాల్ ఠాకూర్, సమంత, పూజా హెగ్డే, సంయుక్త మీనన్, మానస వారణాసి వంటి టాప్ హీరోయిన్ల పేర్లను మేకర్స్ పరిశీలించారు. అయితే, చివరకు రామ్ చరణ్ మాస్ ఇమేజ్‌కి, ఏఆర్ రెహమాన్ ఇచ్చే ఊపున్న ట్యూన్‌కి శ్రుతి హాసన్ అయితేనే కరెక్ట్ అని చిత్ర యూనిట్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. తన గ్లామర్‌తో పాటు అద్భుతమైన డ్యాన్స్ స్కిల్స్ ఉన్న శ్రుతి హాసన్ ఎంట్రీతో ఈ పాటపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.మెగాస్టార్‌కు పొరుగునే బన్నీ 'బ్లెసింగ్'.. రూ. 100 కోట్లతో ఐకాన్ స్టార్ కలల సౌధం!'ఎవడు' మ్యాజిక్ రిపీట్!రామ్ చరణ్, శ్రుతి హాసన్ కాంబినేషన్ అనగానే అభిమానులకు ముందుగా గుర్తొచ్చేది 'ఎవడు' సినిమాలోని 'పింపుల్ డింపుల్' సాంగ్. ఆ పాటలో వీరిద్దరి కెమిస్ట్రీ, డ్యాన్స్ మూమెంట్స్ థియేటర్లలో ఈలలు వేయించాయి. దాదాపు పుష్కర కాలం తర్వాత మళ్ళీ వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. శ్రుతి హాసన్‌కు ఇలాంటి స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలో మహేష్ బాబు 'ఆగడు', నాని 'హాయ్ నాన్న' చిత్రాల్లో కూడా తన స్పెషల్ అప్పియరెన్స్‌తో మెప్పించారు. ఇప్పుడు చరణ్‌తో కలిసి ఆమె వేయబోయే స్టెప్పులు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి.

రెహమాన్ మ్యూజిక్.. బుచ్చిబాబు మార్క్ మేకింగ్!'ఉప్పెన' వంటి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు చేస్తున్న సినిమా కావడంతో, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ ప్రాజెక్ట్ కోసం అదిరిపోయే ట్యూన్స్ సిద్ధం చేశారట. ముఖ్యంగా ఈ స్పెషల్ సాంగ్‌ని పాన్ ఇండియా ఆడియన్స్‌ని ఉర్రూతలూగించేలా ప్లాన్ చేశారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో జగపతి బాబు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'పెద్ది' చిత్రానికి సంబంధించి త్వరగా ఈ స్పెషల్ సాంగ్ చిత్రీకరణను ప్రారంభించి, అతి తక్కువ సమయంలోనే పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# గ్లోబల్ స్పైగా ప్రియాంక చోప్రా.. ఉత్కంఠ రేపుతున్న 'సిటాడెల్ 2' ట్రైలర్




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 06 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది.ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన తలపడబోతున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567